మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ

RNI NO:TGTEL/25/A5443

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | గురువారం | 09.04.2026 | సంపుటి : 01 | సంచిక : 93 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | THURSDAY | 09.04.2026 | Volume : 01 | Issue : 93 | Pages : 12 | Cost : 2/- |




## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

**- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా**



**శ్రీనగర్,ఏప్రిల్ 8 :** ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హార్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హార్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అన్యాయమైన యుద్ధం' అని హ్యాష్ టాగ్ పోస్ట్ చేశారు.

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...**

**అవసరమైన సహకారం మేం అందిస్తాం...**

**సిఎస్ఆర్ నిధులపై కంపెనీల ప్రతినిధులతో రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని మిగతా2లో...



## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ**

**రూ.41,533.81 కోట్లు కేటాయింపు**

**జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 8 :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం నూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ మిగతా2లో...

## రెండు వారాల పాటు కాల్పుల విరమణ: డోనాల్డ్ ట్రంప్



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై అర్ధరాత్రి జరగాల్సిన దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. రెండు వారాల పాటు కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని తెలిపారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై ఈ రాత్రి జరగాల్సిన దాడులను నిలిపివేయాలని వారు చేసిన ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. హార్ముజ్ జలసంధిని తక్షణమే తెరవాలన్న షరతుకు లోబడి రెండు వారాల గడువు ఇచ్చేందుకు, కాల్పుల విరమణకు అంగీకరించానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి 10 సూత్రాలతో ఒక ప్రతిపాదన అందిందని.. దానిపై సానుకూలంగా చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న వివాదాస్పద అంశాల్లో చాలా వాటిపై రెండు దేశాల మధ్య అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ రెండు వారాల వ్యవధిలో తుది ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

**- సిఎంతో భేటీ అయిన**

**టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ మిగతా2లో...

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

**- ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా**



**ముంబై,ఏప్రిల్ 8 :** కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో ఎలాంటి మార్పూ లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యధాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో మిగతా2లో...

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం**

**తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు**




## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు



**సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?**

**మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే మిగతా2లో...

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన**

**వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

మిగతా2లో...

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

**ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం**

**ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**







## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...

**వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం**

**నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూమలుపై నిందలు**

**హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పడు విమర్శలా**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**

మన సమగ్ర ప్రజావాణి తెలుగు దైలీ




## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

(మొదటి పేజీ తరువాయి)

అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్య దర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభి వృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది.చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...

**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

**ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు**

**నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు**

**మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷రాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ గ్రి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎఫ్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయ పడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. 17న అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోను న్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారం భం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## దంచికొడుతున్న ఎండలు

**● 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా.. ● ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 41.6**

**● హైదరాబాద్ వాతావరణ కేంద్రం**



**హైదరాబాద్,ఏప్రిల్ 8 :** రాష్ట్రవ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.

# అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా గోడేటి భగవతి కుమారి నియామకం పట్ల కూనవరం తెలుగుదేశం పార్టీ హర్షం

**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఏప్రిల్ 8:**కూనవరం. అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా భగవతి కుమారి నియామకం: సామాజిక న్యాయానికి దక్కిన గౌరవం – కూనవరం మండల టీడీపీ హర్షం పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం. మండలం :అన్నరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా ఎటపాక మండలం మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్ సతీమణి శ్రీమతి గోడేటి భగవతి కుమారి గారిని నియమించడం పట్ల కూనవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలుకుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ నియామకం కేవలం ఒక పదవి భర్తీ మాత్రమే కాదని, సామాజిక న్యాయం పట్ల తెలుగుదేశం పార్టీకి ఉన్న అచంచల నిబద్ధతకు నిదర్శనమని వారు కొనియాడారు. ఈ సందర్భంగా కూనవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యడవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ.. అట్టడుగు వర్గాలకు, సామాన్య ప్రజలకు రాజకీయంగా, సామాజికంగా సమాన అవకాశాలు కల్పించడమే తెలుగుదేశం పార్టీ డీఎన్ఏలో ఉందని స్పష్టం చేశారు. “మా పార్టీకి సామాజిక న్యాయం అనేది కేవలం ఎన్నికల హామీ కాదు, అది మా ధర్మం. భగవతి కుమారి గారి వంటి నిబద్ధత కలిగిన వ్యక్తులకు అవకాశం ఇవ్వడం ద్వారా పార్టీ తన సిద్ధాంతాలను మరోసారి చాటిచెప్పింది” అని ఆయన



పేర్కొన్నారు. ముఖ్య అంశాలు: నిజమైన మార్పు: మాటలకే పరిమితం కాకుండా, అట్టడుగు వర్గాలకు అధికార పదవులు అందించడం ద్వారా సమాజంలో సమూల మార్పు తీసుకురావడమే లక్ష్యం. పార్టీ సిద్ధాంతం: సామాజిక సమతుల్యత, ప్రతి వర్గానికి తగిన గౌరవం కల్పించడమే తెలుగుదేశం పార్టీ ఆత్మ. ధైర్యవంతమైన నిర్ణయం భవిష్యత్తులో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఇటువంటి సాహసోపేతమైన, న్యాయబద్ధమైన నిర్ణయాలు ఉంటాయని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేశాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పోడియం అప్పారావు, ఉపాధ్యక్షులు చెలికని ఉమా మరియు మండల కమిటీ నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు .యడవల్లి భాస్కర్ రావు కూనవరం మండలం పార్టీ అధ్యక్షులుపోడియం అప్పారావు (ప్రధాన కార్యదర్శిచెలికని ఉమా(ఉపాధ్యక్షులు)మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మడకం మడకం చిన్ని మండల కోశాధికారి సోమక సత్యనారాయణ మండల కార్యదర్శి బట్టు భాస్కరరావు మండల కార్యదర్శి నాచుపల్లి వెంకటేశ్వర్లు క్లస్టర్ ఇన్చార్జి మోసం రాము మండల కార్యదర్శి చింతం రమేష్ మండల క్లో క్లస్టర్ రసూల్ కునవరం మండల తెలు గుదేశం పార్టీ మండల కమిటీ పాల్గొనడం జరిగింది

# పలు సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం



**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 9:**ఆళ్లపల్లి మండలం రామాంజిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన గ్రామస్థులు తమ గ్రామంలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి గాను బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీటి కొరత, రహదారుల దుస్థితి, విద్యుత్ సరఫరా లోపాలు వంటి మౌలిక వసతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ అభివృద్ధి కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోకాళ్ల చంద్రశేఖర్, పూనం వీరభద్రం, ఈసం రామారావు, వాగబోయిన రవి తదితర గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# అశ్వాపురం మండల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి వినతి పత్రాలు



**మన ప్రజావాణి । పినపాక నియోజకవర్గం । ఏప్రిల్ 9:**అశ్వాపురం మండలంలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి మండల నాయకులు బుధవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ఎదురవుతున్న తాగునీరు, రహదారులు, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి, వీటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్యతో పాటు సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు పాల్గొన్నారు. అదేవిధంగా సర్పంచ్లు సబ్కా పిచ్చయ్య, కుంజా జాను, ఉప సర్పంచ్ హర్షా నాయక్, నాయకులు బూరెడ్డి వెంకటరెడ్డి, గాదె వెంకటరెడ్డి, కందుల లక్ష్మణ్, బిక్కసాని సత్యనారాయణ, అక్కిన శ్రీను, కన్నెబోయిన నాగరాజు, ఎస్.కే. షర్ఫుద్దీన్, తెల్లం వీరభద్రం, రావులపల్లి వెంకటనర్సయ్య, మారం మల్లిఖార్జునరావు, కణితి పద్మ, రావులపల్లి నరసింహారావు, మోత్కురి సుబాకర్, గుడ్ల వెంకన్న, కోలా శశికాంత్ తదితరులు పాల్గొన్నారు

# హరీష్ రావు ఎదుల రిజర్వాయర్ ముంపు బాధితులకు క్షమాపణ చెప్పాలి

- దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి
- అఖిలపక్ష ముసుగులో బి ఆర్ ఎస్ దొంగ దీక్షలు
- ఎదుట్ల గ్రామ సర్పంచ్ పరుశరాముడు





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :**గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణ కోసం సర్వేలు చేసి గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించ తలపెట్టిన గత బిఆర్ఎస్ పార్టీ నేడు రిజర్వాయర్ ను నిర్మించొద్దంటూ అమాయకమైన ప్రజలతో ధర్నాలు చేస్తూ తెరచాటు రాజకీయాలు చేస్తుందని ఏదుల గ్రామ సర్పంచ్ పరుశురాములు మాట్లాడుతూ ఏదుల ప్రాజెక్టు నిర్మించినప్పుడు మా గ్రామ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా వ్యవసాయం చేసుకొని ప్రజలు బాగుపడతారని ఉద్దేశంతో వారిని ఒప్పించి మీరు ఇచ్చిన హామీలనుమోసపోయామన్నారు మల్లన్నసాగర్ లో భూములు కోల్పోయిన వారికి 12 లక్షల రూపాయలు ఇచ్చి మా ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు నాలుగైదు లక్షలు ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు మళ్లీ రేపు బహిరంగ సభకు ఏ ముఖం పెట్టుకొని వస్తారని మొదటగా భూములు కోల్పోయిన బండరాయపాకుల గ్రామానికి వెళ్లి రావాలని ఆ గ్రామానికి వెళ్లి వచ్చే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు ఎన్నో హామీలు చెప్పి మోసం చేశారని, భూమిని కోల్పోయిన రైతులు మిగిలిన పొలాలకు సాగునీరు రాకుండా చేశారని చెప్పారు వీటితోపాటు చెరువులలో గల ఒండ్రు మట్టిని కూడా అక్రమంగా గ్రామానికి ఎటువంటి నిధులు ఇవ్వకుండా తీసుకెళ్లారని ఇలాంటి దొంగ పనులు చేసిన వారు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు బుద్ధారం రిజర్వాయర్ ఏదుల రిజర్వాయర్ కన్నా ఎత్తులో ఉన్నప్పుడు ఎదుల దగ్గర ఏర్పాటు చేసిన తూముద్వారా నీళ్లు ఎలా పైకి వెళ్తాయని ప్రశ్నించారు చీరకపల్లి గ్రామ సర్పంచ్ రవి మాట్లాడుతూ గొల్లపల్లి గ్రామ శివారులో చేస్తున్న దీక్ష అఖిలపక్ష దీక్షనా అని ప్రశ్నించారు అఖిలపక్ష వేదిక అని దొంగ దీక్ష చేస్తూ ప్రజలను మోసం చేస్తూ ఆ ముసుగులో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు దీక్ష చేస్తున్నారని తెలిపారు బండరాయపాకుల గ్రామం ఏదుల ప్రాజెక్టులో భూములు కోల్పోయినప్పుడు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించక చనిపోయిన వ్యక్తి దహన కార్యక్రమాలు కూడా ఇల్లు లేక స్కూల్ దగ్గర నిర్వహించామని ఆ సమయంలో వారి ఆవేదన చెప్పలేమని వారికి ఇప్పటివరకు న్యాయం జరగలేదని అన్నారు చీర్కపల్లి బి.ఆర్.ఎస్ పార్టీ లీడర్ దొడ్ల రాములు ప్లాటుకు పదివేల రూపాయలు వసూలు చేసి గ్రామంలో ప్లాట్లు ఇచ్చారని సర్వేనెంబర్ 76లో రెండు ఎకరాలు ఆయన బినామీలకు ఇంకా కొంతమందికి దొంగ పట్టాలు చేశాడని అన్నారు గోపాల్పేట ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు నాడు నచ్చినా, మెచ్చిన గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడం మీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని వారు విమర్శించారు బుధవారం ఏదుల మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్పేట, రేవల్లి ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు శ్రీశైలం రిజర్వాయర్ లో ఉన్న నీటిని ఎత్తిపోసుకోవడానికి మనకు ఆన్లైన్ రిజర్వాయర్లు అవసరమని గొల్లపల్లి–చీర్కపల్లి గ్రామాల మధ్యన గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 21/10/2016 రోజున సర్వే నిర్వహించిన గత పాలకులు వారికి స్వలాభం చేకూరకపోవడంతో నేడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు దొంగే దొంగ దొంగ అన్నట్లుందనీ ఓడిపోయిన మనిషి మారలేదనీ ఈ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు మాజీ మంత్రి హయాంలో అన్ని పదవులు ఆయనే చేసేవాడనీ అదే క్రమంలో దాదాపుకోట్ల రూపాయల ఖర్చుతో అప్పట్లో ఈ గొల్లపల్లి రిజర్వాయర్ కు సంబంధించిన సర్వే పూర్తి చేయించాడని వారు తెలిపారు ఆరోజేమో ఎవరు చేయలేదు నేనే చేశాను అని వారికి వారే పొగుడుకున్న మాజీమంత్రి నేడు నేను కాదని నీటి మాలిన మాటలు మాట్లాడుతూ దిగజారుడు రాజకీయం చేస్తున్నాడన్నారు ఏదుల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన వారికి నాలుగు ఐదు లక్షలు ఇప్పించి అన్ని దొంగ హామీలు ఇచ్చి వారిని మోసం చేశాడన్నారు ఆరోజున మాజీ మంత్రి చేస్తున్న పనులకు వెనకాల చప్పట్లు కొట్టిన కొంతమంది నేడు మళ్లీ అదే మాజీ మంత్రి అండతో దొంగ దీక్షలు చేయడం విడ్డూరమన్నారు కల్వకుర్తి ఎత్తిపోతలలో మొత్తం 60 ప్రాజెక్టులు ఉండగా మాజీ ముఖ్యమంత్రి వాటిని 40కి కుదించి సర్వే నిర్వహించారు అందులో 20 ఆన్లైన్ రిజర్వాయర్ల నిర్మించేందుకు అప్పుడు సర్వేలు పూర్తయ్యాయి 20 రిజర్వాయర్లలో 6 రిజర్వాయర్లు వనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆయకట్టుకు నీరు అందించేందుకు ఉపయోగపడతాయి అందులో గొల్లపల్లి రిజర్వాయర్ మొదటిదనీ అప్పట్లో పబ్లిక్ మీటింగ్లలో ఎన్నో మార్లు వారే చెప్పారని వివరించారు ఇక్కడ గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని గ్రామాలలో ఉన్నదీ=నా నాయకులు 259 సర్వే నెంబర్లు దాదాపు 83 ఎకరాలు దొంగ పట్టాలు చేసుకుని ప్రాజెక్టు నిర్మిస్తే డబ్బులు వచ్చే విధంగా ముందస్తు ప్లాన్ తో మీ బినామీలకు పట్టా చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వారి భూములన్ని ప్రభుత్వం తిరిగి జప్తు చేసింది దానితో అదే మంటతో నేడు దొంగ దీక్షలు నిర్వహిస్తున్నాని వారు తెలిపారు ఈ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి గారు స్వయంగా తనే వచ్చి ప్రజల అనుమతి లేకుండా ఎటువంటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టము అని తెలియజేసి తన నిబద్ధత చాటుకున్నారని వారు పేర్కొన్నారు ఒకవేళ రైతులు కోరుకుంటే భూములు కోల్పోయిన వారికి వారికి నచ్చే విధంగా పరిహారం చెల్లించి ఆ రైతులకే సన్మానం చేసి ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని స్వయంగా తెలిపారని నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సుకేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అన్నదమ్ముడిలా సేవ చేస్తున్న ఎమ్మెల్యే గారిని పట్టుకొని నానా మాటలు అంటున్నారని పార్టీ కార్యకర్తలను కించపరుస్తున్నారని ఆయన హుందాగా మౌనంగా ఉంటున్నామని మేము చేతగారి వారిని కాదని ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకే మౌనంగా ఉంటున్నామని తెలిపారు చనిపోయిన వారికి మేఘన అభయాసం ద్వారా 5000 రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి అన్నలా అక్కాచెల్లెళ్లకు కొత్త బట్టలు తీసుకెళ్తుంటే వారు మంచి మనసుతో దీవిస్తున్నారని అన్నారు ఆ పార్టీలో ఉన్న దొంగలు వట్టి వెధవలని దొంగ దీక్షలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి ఆనాడు సర్వే చేస్తుంటే సన్నాసుల్లా చూస్తూ నిలుచొని చప్పట్లు కొట్టారని అన్నారు ఏదుల గ్రామ సర్పంచ్ పరుశురాములు మాట్లాడుతూ ఏదుల ప్రాజెక్టు నిర్మించినప్పుడు మా గ్రామ ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా వ్యవసాయం చేసుకొని ప్రజలు బాగుపడతారని ఉద్దేశంతో వారిని ఒప్పించి మీరు ఇచ్చిన హామీలను మోసపోయామన్నారు మల్లన్నసాగర్ లో భూములు కోల్పోయిన వారికి 12 లక్షల రూపాయలు ఇచ్చి మా ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు నాలుగైదు లక్షలు ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు మళ్లీ రేపు బహిరంగ సభకు ఏ ముఖం పెట్టుకొని వస్తారని మొదటగా భూములు కోల్పోయిన బండరాయపాకుల గ్రామానికి వెళ్లి రావాలని ఆ గ్రామానికి వెళ్లి వచ్చే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు ఎన్నో హామీలు చెప్పి మోసం చేశారని, భూమిని కోల్పోయిన రైతులు మిగిలిన పొలాలకు సాగునీరు రాకుండా చేశారని చెప్పారు వీటితోపాటు చెరువులలో గల ఒండ్రు మట్టిని కూడా అక్రమంగా గ్రామానికి ఎటువంటి నిధులు ఇవ్వకుండా తీసుకెళ్లారని ఇలాంటి దొంగ పనులు చేసిన వారు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు బుద్ధారం రిజర్వాయర్ ఏదుల రిజర్వాయర్ కన్నా ఎత్తులో ఉన్నప్పుడు ఎదుల దగ్గర ఏర్పాటు చేసిన తూముద్వారా నీళ్లు ఎలా పైకి వెళ్తాయని ప్రశ్నించారు ఈ కార్యక్రమంలో సత్య శీలా రెడ్డి సుఖేందర్ రెడ్డి సత్య రెడ్డి జయపాల్ రెడ్డి పరశురాములు రవి జానకి రాములు కే ఎస్ చంద్రన వెంకటస్వామి జమ్మి మల్లేష్ వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం







**చిలుకూరు ఏప్రిల్8 (ప్రజావాణి):** చిలుకూరు మండలంలోని జెర్రిపోతుల గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే నాగేశ్వరరావు అధ్యక్షతన 74 వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జి నరసింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులు ఉద్దేశించి సమ సమాజ స్థాపన కోసం చదువు చాలా ముఖ్యమని వివిధ రంగాల్లో ప్రయోజకులుగా ఉన్నవారు ప్రభుత్వ రంగ పాఠశాలలో చదువుకొని వారు అత్యున్నత స్థానాన్ని పొందారని చదువు ఈ సమాజంలో ఉన్న అనేక రుగ్మతలను దూరం చేస్తుందని పాఠశాల మండలం జిల్లా రాష్ట్రస్థాయిలో ఇంకా అభివృద్ధి చెందాలని దీనికి కృషి చేసిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థి విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి,పాఠశాల అభివృద్ధిలో ఎలాంటి అవసరం ఉన్నా కూడా మీ ముందు ఉంటానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. తదనంతరం విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక రంగాలలో నృత్య ప్రదర్శనకు గ్రామ ప్రజలు వారి తల్లిదండ్రులు ఆనందంతో గ్రామంలో సంతోష వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుగులోతు లలిత రమేష్,ఉపసర్పంచ్ దుర్గా నారాయణ,గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,అఖిలపక్ష నాయకులు,ఉపాధ్యాయులు గోపిరెడ్డి మల్లికార్జున్, సురేష్,శైలజ, మమత,ఈశ్వరి పూర్వ ఉపాధ్యాయులు శ్రీనివాస్,వెంకటేశ్వర్లు ,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సీటుపై హరీష్ రావు కన్ను...

- భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి కామెంట్స్.




**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08:**రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి బిఆర్ఎస్ నేత హరీష్ రావు విఫలయత్నం చేస్తున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు. బుధవారం రోజు గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ , బిజెపి నేతల తీరుపై నిప్పులు చెరిగారు. బిఆర్ఎస్ ఎప్పటికీ అధికారం కోల్పోదని హరీష్ రావు కలలు కంటున్నారని , కెసిఆర్ తర్వాత తానే ముఖ్యమంత్రి కావాలని ఆశపడ్డాట్లు ఎంపీ చామల ఎద్దేవా చేశారు. కేటీఆర్ వల్ల ఏమీ కాదని హరీష్ రావు సీఎం సీటుపై కన్నేశారు. కానీ ప్రజలు వారిని పక్కన పెట్టారని చామల అన్నారు. 2014 , 2018 మెనీఫెస్టోలో బిఆర్ఎస్ పెట్టిన వాగ్దానాలపై తాము ఎక్కడైనా చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలపై బిఆర్ఎస్ నేతలు మాట్లాడిన వెంటనే అదే అంశంపై బీజేపీ నేతలు గొంతు కలపడం వారి మధ్య ఉన్న ఐక్యతకు , అవగాహన కు నిదర్శన మని పేర్కొన్నారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ ప్రజలను తప్పు త్రోవ పట్టించి అధికారంలోకి వచ్చిందని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఏమయ్యాయని , నల్లధనాన్ని వెలికి తీస్తామన్న హామీ ఏమైందని కేంద్రాన్ని ప్రశ్నించారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పి మోసం చేసింది అప్పటి కెసిఆర్ ప్రభుత్వం కాదా..? ఇప్పటివరకు ఎన్ని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చారు..? ఎంతమంది దళితులకు మూడెకరాల భూమిని పంపిణీ చేశారు..? అని ఎంపీ చామల ప్రశ్నలను సంధించారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ కనీసం 30 శాతం హామీలను కూడా అమలు చేయలేక పోయిందని , రాష్ట్రాన్ని లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి నెట్టడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పదేళ్లుగా పార్లమెంట్ సభ్యులుగా ఉండి ఏం చేశారని ఎంపీ చామల ప్రశ్నించారు. బిఆర్ఎస్ దోపిడీని అడ్డుకోలేక పోయినందునే ప్రజలు బిజెపిని కాదని కాంగ్రెస్ కు అధికారం కట్టబెట్టారన్నారు. కేవలం పత్రికల్లో పేరు కోసమే బండి సంజయ్ ప్రభుత్వంపై అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# అంగన్వాడీలలో నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి...

- యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి.





**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08 :**అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు , గర్భిణీలు , బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం రోజు యాదగిరి గుట్ట మండలం వంగపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో నిర్వహణ , అందిస్తున్న సేవలను సమగ్రంగా పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో మొత్తం ఎంతమంది పిల్లలు నమోదు అయ్యారని , ప్రతి రోజు పిల్లలు ఎంత మంది అంగన్వాడీ కేంద్రానికి వస్తున్నారని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు ప్రతిరోజు ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం రుచికరమైన , నాణ్యమైన ఆహారంఅందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోజు పిల్లలకు వడ్డించిన భోజనాన్ని స్వయంగా పరిశీలించి , ఆహార నాణ్యత , పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారో లేదో తనిఖీ చేశారు. ఆహారం తయారీలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. చిన్నారుల పై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. రోజు వారీగా పిల్లలకు నిర్వహించే విద్యా, వినోద కార్యక్రమాలు ఏమిటి అని అడిగి తెలుసు కున్నారు. పిల్లలతో స్వయంగా మాట్లాడి , ఏబీసీడీలు చెప్పించడంతో పాటు వారి ప్రతిభను ప్రోత్సహించారు. గర్భిణీలు , బాలింతలకు అందించే సేవలు కూడా సక్రమంగా ఉండాలని , వారికి అవసరమైన పోషకాహారం అందుబాటు లో ఉండేలా చూడాలన్నారు. అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు , అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# పాలేఅన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చిలుకూరు ఏప్రిల్8 (ప్రజావాణి):** చిలుకూరు మండలం పాలే అన్నారం వ్యవసాయ పరపతి సంఘం నందు సన్న ధాన్యం కొనుగోలు సెంటర్ ను మండల తహసీల్దార్ ధృవకుమార్ ప్రారంభించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలని మండల ఎమ్మార్వో తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీఓ ముక్కపాటి నరసింహారావు,పర్సన్ ఇంచార్జి చంద్రకళ, ఏఈఓ వసీమా సంఘ పరిధిలో ఉన్న నారాయణపురం గ్రామ సర్పంచ్ మండవ జయమ్మ వెంకటేశ్వర్లు,శీతలతండ గ్రామ సర్పంచ్ బానోత్ కృష్ణ,సీతారామపురం సర్పంచ్ పుల్లం శైలజ లక్ష్మీనారాయణ గ్రామ రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం.



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్8** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారి గూడెం గ్రామానికి చెందిన పలువురు రోగులు అనారోగ్య బారిన పడి సీఎం సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకోగా తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లై శాఖ మంత్రివర్యులు మాన్యశ్రీ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు సీఎం సహాయ నిధి నుండి వారికి నిధులు మంజూరు చేయించడం జరిగింది ఈరోజు మంత్రి క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి నిధులు మంజూరైన గుండు వెంకటేశ్వర్లు 60000 అమర గాని సైదయ్య 60 వేల రూపాయలు గుండుమట్టమ్మ 32,500 బాదే ధనమ్మ 16,000 గూడెపు అశోక్ 60000 ముత్తినేని సైదులు 60 వేల రూపాయల చెక్కులను జిల్లా కాంగ్రెస్ నాయకులు జుట్టుకొండ సత్యనారాయణ గారు చింతకాయల సైదులు యాదవ్ గారు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ముత్తినేని సోమయ్య జుట్టుకొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన సర్పంచ్



**చిలుకూరు ఏప్రిల్8 (ప్రజావాణి):** చిలుకూరు మండలం పోలేనిగూడెం గ్రామ సర్పంచ్ బాదె లింగయ్య ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ స్కూల్ నందు మధ్యాహ్న భోజన పథకంను పరిశీలించి పిల్లలతో కలిసి భోజనం చేయడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు,గర్భిణీ స్త్రీలకు బాలామృతం,గుడ్లు పంపిణీ చేశారు.తల్లిదండ్రులు ప్రతి నెల ప్రభుత్వం ద్వారా అందే పాలు, గుడ్లు, బాలామృతాన్ని సకాలంలో తీసుకొని, పిల్లలను ఆరోగ్యంగా ఉంచేందుకు ప్రతిరోజూ అంగన్వాడి కేంద్రానికి పంపించాలని సర్పంచ్ సూచించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాదే లింగయ్యతో పాటుగా గ్రామ కార్యదర్శి దాసు అంజయ్య, స్కూల్ టీచర్ లక్ష్మయ్య, అంగన్వాడీ టీచర్ బాదె సంధ్య పాల్గొన్నారు

# గుల్లకోటలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ




**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి, ఏప్రిల్ 08 (ప్రజావాణి):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో బుధవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన అర్హులైన లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా ఈ పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... ప్రభుత్వం కల్పిస్తున్న ఈ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పట్టాలు అందుకున్న వారిలో మహమ్మద్ రజియా బేగం, రామగిరి సునీత, ఆకుల అనన్య, మరియు బిసగోని అంజలి ఉన్నారు. తమకు ఇళ్ల పట్టాలు అందడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి మంజూరైన 30 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారుడైన చీకటి సాగర్‌కు పంపిణీ చేశారు. ఆపద కాలంలో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం ఎంతో అండగా నిలుస్తుందని లబ్ధిదారుడు పేర్కొన్నారుఈ సందర్భంగా లబ్ధిదారులు రాష్ట్ర ప్రభుత్వానికి, నియోజకవర్గ ఎమ్మెల్యే, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సర్పంచ్ మల్లేష్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమంలో పొన్నం లక్ష్మణ్,బిసగోని శ్రీనివాస్,మిట్ట నరేష్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బెజ్జంకి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం హుండీ లెక్కింపు



**బెజ్జంకి, ఏప్రిల్ 8(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని ఏకశిలా కొండపై కొలువుదీరిన లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగిశాయి.జాతర బ్రహ్మోత్సవాలలో బహిరంగ వేలం టెండర్ల ద్వారా రూ. 11,98,500 వసూలయ్యాయి.హుండీ ద్వారా 6,80,853 రూపాయలు,మొత్తం కలిపి రూ. 18,79,383 ఆదాయం వచ్చినట్లు దేవాదాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ మొత్తాన్ని బ్యాంకులో జమ చేసి ఆలయ అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ జెల్లా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను విజయవంతం విజయవంతం చేసిన భక్తులకు అధికారులకు సిబ్బందికీ ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ, ధర్మ దాయ శాఖ ఇన్స్పెక్టర్ విజయలక్ష్మి, ఈవో శ్రీధర్ రెడ్డి, సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఉప సర్పంచ్ మహేష్, పాలక మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు మధుసూదనాచారి, జూనియర్ అసిస్టెంట్ సునీత,ఆలయ సిబ్బంది,పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన...

- అంగరంగ వైభవంగా శ్రీనివాసుడి నిత్య కళ్యాణం.
- కన్నుల పండుగగా స్వర్ణగిరీశునికి తీరు వీది ఉత్సవ సేవ.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08:** తెలంగాణలోని ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లో బుధవారం రోజు ఉదయం 108 బంగారు పుష్పాలతో అష్టాదశ పద్మార్చన సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి నిత్య కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రదాన అర్చకులు దిట్టకవి శ్రవణా చార్యులు దివ్య కరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. సుప్రభాత సేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు , ముప్పది మూడు కోట్ల దేవతలు కొలువుతీరినట్టి గోపృష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 5:45 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్ఛారణలతో సువర్ణ బిందె తీర్థంను బంగారు బావి నుండి శ్రద్ధాభక్తులతో తీసుకువచ్చారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో, పరిమళభరిత పుష్పమాలల తో శోభాయ మానంగా అలంకరించి , వేయి నామాలతో శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. సకల దోష నివారణార్థం అమావాస్యని పురస్కరించుకొని అర్చకులు శ్రీ సుదర్శన నారసింహ హవనాన్ని ఘనంగా నిర్వహించారు. బుధ వారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదార విందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో , శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవను నిర్వహించారు. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశు లయ్యారు. స్వామి వారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 2500 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు.సాయంత్రం 6:30 గంటలకు ఆదిమధ్యాంతర హితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈరోజు శ్రీ స్వామివారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

# ఆసుపత్రిలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులపై ఎమ్మెల్యే జీఎస్ఆర్ ఆగ్రహం





**జయశంకర్ జిల్లా ఏప్రిల్ 08 (ప్రజావాణి) :**–జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రిలో నెలకొన్న అస్తవ్యస్త పరిస్థితులపై భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రి సూపరింటెండెంట్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం ఆయనజిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ఆసుపత్రిని సందర్శించి, అన్ని విభాగాలను సమగ్రంగా పరిశీలించారు.ఆసుపత్రిలోని క్యాజువలిటీ, ల్యాబ్ , ఏం.ఆర్.ఐ, ఔట్ పేషెంట్ గదులు పరిశీలించి వైద్యసేవల గురించి అడిగి తెలుసుకున్నారు.క్యాజువాల్టీ లో 6 మంచాలు మాత్రమే ఉన్నాయని అత్యవసరంగా ఒకే సమయంలో ఎక్కువ మంది రోగులు వచ్చినప్పుడు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వైద్యులు తెలుపగా నూతనంగా 15 మంచలతో ఒక క్యాజువాల్టీ నిర్మాణం చేపడతామని ప్లానింగ్,అంచనాలు తయారు చేసి ఇవ్వాలని టి.జి.ఎం.ఐ.డి.సి అధికారులను ఆదేశించారు.అనంతరం ఆసుపత్రి ల్యాబ్ ను పరిశీలించి అన్ని రకాలైన పరికరాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో పారిశుద్యం సరిగా లేకపోవడం, వార్డులు మరియు పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం గమనించిన ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. రోగులకు అందాల్సిన ప్రాథమిక సౌకర్యాలు సరిగా లేకపోవడం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.అలాగే సిబ్బంది సమయపాలన పాటించకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం ప్రదర్శించడం వంటి అంశాలపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణపై బాధ్యత వహిస్తున్న పర్యవేక్షకుడిని హెచ్చరించారు.ఆసుపత్రిలో పారిశుధ్యం, నిర్వహణ, సిబ్బంది సమయ పాలన మెరుగుపరచాలని ఆదేశించారు.రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని, అందుకు అవసరమైన అన్ని చర్యలు తక్షణమే తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఆసుపత్రిలో పారిశుద్యాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని, సిబ్బంది హాజరు, పనితీరుపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఇకపై ఇలాంటి నిర్లక్ష్యం కొనసాగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.అనంతరం ఆసుపత్రి ఆవరణలోని మహిళా క్యాంటీన్ ను పరిశీలించి రోగి బంధువులతో మాటాడారు.క్యాంటీన్ లో పరిశుభ్రత తో కూడిన నాణ్యమైన వంటకాలను అందించాలని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే క్యాంటీన్ లో టిఫిన్స్ రుచిచూశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్,అదనపు కలెక్టర్ విజయలక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్,ఆసుపత్రి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తుంది ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**జయశంకర్ జిల్లా ఏప్రిల్ 08 (ప్రజావాణి) :**–గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు.బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ కార్యక్రమంలో మూడవ రోజు “సేఫ్ మదర్ డే” కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని తెలిపారు. సేఫ్ మదర్ డే కార్యక్రమం ద్వారా గర్భధారణకు ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేయించు కోవాల్సిన వైద్య పరీక్షలపై అవగాహన పెంపొందుతుందని పేర్కొన్నారు.గర్భధారణ తర్వాత ప్రతి గర్భిణీకి సమయానికి వైద్య సేవలు అందించడం, పోషక విలువలు కలిగిన ఆహారం అందించడం, పుట్టిన శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా తల్లి–బిడ్డలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లే దిశగా వెంటిలేటర్లు, సీటీ స్కాన్ యంత్రాలు ఏర్పాటు చేశామని, త్వరలోనే ఎంఆర్ఐ యంత్రాన్ని కూడా ప్రారంభించనున్నామని వెల్లడించారు. అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామని, ఇతర రాష్ట్రాలైన మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి కూడా ప్రజలు వైద్యసేవలకు ఇక్కడికి వస్తున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ తల్లి ఆరోగ్యంగా ఉంటేనే బిడ్డ ఆరోగ్యంగా ఉంటాడని, దాంతో ఆరోగ్యవంతమైన కుటుంబం, సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు.వివాహానికి ముందు, తర్వాత, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వైద్య పరీక్షలపై అవగాహన కల్పించడం సేఫ్ మదర్ డే ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న హెల్త్ వీక్ ద్వారా ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు, వైద్యులు గ్రామీణ స్థాయిలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని సూచించారు.ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమరయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్య శాఖ అధికారి మధుసూదన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ రాజేంద్ర ప్రసాద్, కౌన్సిలర్లు, వైద్యులు, బాలింతలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేసులు పెట్టి భయపెట్టాలనే కుట్రలు -- చట్టపరంగా ధీటుగా ఎదుర్కొంటున్న బీఆర్ఎస్






**శేరిలింగంపల్లి,ఏప్రిల్ 08(మన సమగ్ర ప్రజావాణి):** -మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మరబోయిన రవి యాదవ్ హాజరై,తనపై నమోదు చేసిన అసత్య అక్రమ కేసుకు సంబంధించి జారీ చేసిన నోటీసుకు సమాధానంగా లిఖితపూర్వకంగా వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ లీగల్ టీమ్ సభ్యులు అడ్వకేట్ లక్ష్మణ్ తో కలిసి మియాపూర్ సీఐకి అధికారిక రిప్లై లెటర్ సమర్పించారు.అదేవిధంగా,ఎమ్మెల్యే అరికాపూడి గాంధీ అనుచరులు నమోదు చేసిన తప్పుడు కేసును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ,బీఆర్ఎస్ లీగల్ టీమ్ హైకోర్టు,సుప్రీంకోర్టు తీర్పులను పోలీసులకు సమర్పించింది.ఈ సందర్భంగా రవి యాదవ్ ధీటుగా స్పందిస్తూ ప్రజల సమస్యలు లేవనెత్తితే కేసులు పెట్టడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటైంది.ఒక్క కేసు పెడితే భయపడతామనుకుంటే అది వారి అజ్ఞానం.మేము భయపడే వాళ్లం కాదు చట్టపరంగా కూడా,ప్రజల మధ్య కూడా పోరాటం కొనసాగుతుంద,ఎంత కేసులు పెట్టినా వెనక్కి తగ్గేది లేదు!అని స్పష్టం చేశారు.రవి యాదవ్ కి అండగా నిలుస్తూ శేరిలింగంపల్లి బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఐక్యతను చాటారు.ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శుభరాజ్,వల్ల హరీష్ రావు,ఎర్రబెల్లి సతీష్ రావు,నవతా రెడ్డి,గోపురాజు శ్రీనివాస్,రామకిషన్ గౌడ్, రోజా,కిరణ్,విజయ్ రెడ్డి,శ్రీనివాస్ గౌడ్,ఆర్. కార్తికేయ,అలావుద్దీన్ పటేల్,సురేష్ యాదవ్,శ్రీకాంత్, సంగారెడ్డి,షేక్ జమీర్,శివరాజ్ ముదిరాజ్,మల్లేష్,గణేష్ రెడ్డి, మజిత్,సంతోష్ నాయుడు,ముజీబ్,శ్రీనివాస్ రావ్ పాల్గొన్నారు.

# గ్యాస్ సరఫరాకు చర్యలు చేపట్టాలి...

- సంబంధిత అధికారులతో పి.ఎన్.జి అమలు పై జిల్లా కలెక్టర్ సమీక్ష.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08:**భువనగిరి , బీబీనగర్ , చౌటుప్పల్ , వలిగొండ మండలాలకు మెగా పి.ఎన్. జి పైపు లైన్ ద్వారా గృహ వినియోగదారులకు గ్యాస్ సరఫరా అదించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో మండాలలో పి.ఎన్.జి పైపు లైన్ ద్వారా గ్యాస్ ఏర్పాటు కు సంబదించిన సమావేశం లో జిల్లారెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , అడిషనల్ ఎస్పీ లక్ష్మినారాయణ సంబంధిత శాఖల అధికారులతో పిఎన్జి అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలో నాలుగు మండలాలకు మెగా గ్యాస్ పైప్ లైన్ ద్వారా గృహ వినియోగదారులకు సురక్షితంగా , నిరంతరంగా పిఎన్జి సరఫరా అందించేందుకు చేపడుతున్న పైపులైన్ పనుల పురోగతి పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెగా పిఎన్జి పైపులైన్ ఏర్పాటు పనులు ఎలాంటి అంత రాయం లేకుండా సజావుగా కొనసాగాలని సూచించారు. పనులు వేగవంతంగా పూర్తి కావడానికి సంబంధిత శాఖలన్నీ



సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ , మున్సిపల్ , గ్రామ పంచాయతీ శాఖలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని తెలిపారు. మెగా గ్యాస్ పైపులైన్ పనుల సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు. మెగా గ్యాస్ మెయిన్ పైప్ లైన్ ద్వారా వచ్చే గ్రామాలకు రోడ్ల తవ్వకాలు , డ్రైనేజీ , మర మ్మత్తుల సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అలాగే భద్రతా



ప్రమాణాలను కచ్చితంగా పాటిస్తూ పనులు చేపట్టాలని అన్నారు.పనులు పూర్తి అయ్యేలా ప్రతి శాఖ తమ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలని తెలిపారు. పైపు లైన్ ద్వారా ప్రజలకు సురక్షిత గ్యాస్ సరఫరా అందించడంలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భువనగిరి , చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి , శేఖర్ రెడ్డి , మెగా సిటీ గ్యాస్ రిప్రెజెంటేటివ్ రమేష్ , వంశీ , జిల్లా పౌర సరఫరాల అధికారి రోజారాణి , జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి తహశీల్దార్లు పాల్గొన్నారు.

# గుండారం పాఠశాలలో మాక్ పార్లమెంట్ నిర్వహణ



**బెజ్జంకి, ఏప్రిల్ 8(ప్రజావాణి):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం గుండారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల్లో ప్రజాస్వామ్యంపై అవగాహన పెంపొందించేందుకు మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ తాళ్లపల్లి భీమయ్య ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను అభినందించారు. అతిథులుగా శ్రీరామ్ శ్రీనివాస్, నాగవేణి పాల్గొని చిన్నారులు తమ పాత్రలను అద్భుతంగా పోషించారని ప్రశంసించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా, సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం నాగవేణి మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా పార్లమెంట్ సభ్యుల పాత్రలు పోషించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండ్రాళ్ల తిరుపతి, ఉపాధ్యాయులు జంగొని శ్రీనివాస్, రామంచ రవీందర్, శిరీష, హరీష, మాజీ ఎంపీటీసీ ఎలుక లతా దేవయ్య, వార్డు సభ్యులు ఎలుక శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డంపింగ్ యార్డ్ తొలగించే వరకు పోరాటం ఆగదు ఎమ్మెల్యే నాపై కోపం ఉంటే అంబేద్కర్ చౌరస్తాలో ఉరి తీయండి

- కానీ ప్రజల ప్రాణాలతో ఆటలాడొద్దుఅఖిలపక్షం కలిసి వస్తే వెనుక నిలబడి సహకరిస్తా
- 24 గంటల దీక్ష విజయవంతం ప్రజలకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కృతజ్ఞతలు

**జమ్మికుంట ఏప్రిల్ 8( ప్రజావాణి):**కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన 24 గంటల నిరాహార దీక్ష బుధవారం ఉదయం 10 గంటలకు ముగిసింది నిమ్మరసం సేవించి ఆయన దీక్షను విరమించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే డంపింగ్ యార్డ్‌ను ఈ ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నించడం దురదృష్టకరమని అన్నారు. డంపింగ్ యార్డ్ ప్రతిపాదన పూర్తిగా తొలగించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యంతో ప్రభుత్వం చెలగాటం ఆడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారుజేఏసీ ఆధ్వర్యంలో అఖిలపక్ష నాయకులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా ఐక్య పోరాటం నిర్వహించాలని పిలుపునిచ్చారు ఇద్దరు పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సహా అన్ని రాజకీయ పార్టీల నాయకులు కలిసి రావాలని కోరారుప్రభుత్వం వెంటనే నిర్ణయం వెనక్కి తీసుకోకపోతే లక్ష మందితో భారీ ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. పది రోజుల్లో డంపింగ్ యార్డ్ తొలగించకపోతే హుజురాబాద్ నియోజకవర్గంలోని 107 గ్రామాలు, రెండు మున్సిపాలిటీల ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని తెలిపారునాపై కోపం ఉంటే అంబేద్కర్ చౌరస్తాలో ఉరి తీయండి కానీ ప్రజలు వ్యతిరేకిస్తున్న డంపింగ్ యార్డును మాత్రం ఈ









ప్రాంతం నుంచి తొలగించాలి అని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి భావోద్వేగంగా వ్యాఖ్యానించారు. తాను ఈ ప్రాంతంలో ఉన్నంతవరకు డంపింగ్ యార్డును రానివ్వనని, అవసరమైతే ప్రాణాలైనా లెక్కచేయకుండా పోరాటం కొనసాగిస్తాననిస్పష్టం చేశారు అఖిలపక్ష నాయకులు కలిసి ముందుకు వస్తే వారి వెనుక ఉండి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు24 గంటల దీక్ష విజయవంతంహుజురాబాద్ ప్రజలు, మహిళలు, యువత, వివిధ వర్గాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేపట్టిన 24 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేశారుఈ సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుహుజురాబాద్ ప్రజల మద్దతుతో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా పోరాటం మరింత ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు.

# గిరిజన విద్యార్థులకు మరింత సహాయం అవసరం: సర్పంచ్ రమేష్

**కరకగూడెం, ఏప్రిల్ 09 (మన ప్రజావాణి):**కరకగూడెం మండలంలోని పద్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో గల మొగిలి తోగు మండల పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు షూస్, స్పోర్ట్స్ డ్రెస్‌లను పంపిణీ చేశారు.బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మలకం కుమార స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయుర్వేద కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సారంగాపాణి, దయానంద్, మండల విద్యాశాఖ అధికారి గడ్డం మంజుల, సర్పంచ్ తోలేం రమేష్ చేతుల మీదుగా పేద విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు మరియు షూస్ అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ తోలేం రమేష్ మాట్లాడుతూ మండలంలోని పేద విద్యార్థులకు సేవ చేయడం గొప్ప విషయమని, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని పాఠశాలల్లో నిర్వహించాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన పిల్లలు ఎక్కువగా ఉన్నందున వారికి ప్రత్యేక సహాయం అవసరమని తెలిపారు.దయానంద్ మాట్లాడుతూ విద్యార్థులకు ఒకే విధమైన డ్రెస్‌లు ఉండటం వల్ల వారిలో సమానత్వ భావన పెరుగుతుందని, ఎటువంటి హెచ్చు తగ్గులు ఉండవని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాకుబ్ ఖాన్, ఉపాధ్యాయురాలు వసంత, అంగన్వాడీ టీచర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం:

- పలాస ఆర్డీవో ఆర్ అప్పలరాజు



**పలాస ప్రజావాణి ప్రతినిధి :**శ్రీకాకుళం జిల్లా కేంద్రంగా నందు సబ్ డిస్టిక్ మల్టీ లెవెల్ అప్రూవియట్ అథారిటీ మరియు అడ్వైజరీ కమిటీ మెంబర్లు సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో ఓ ఆర్. అప్పలరాజు మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్షలు చేయుట చట్టరీత్యా నేరం ప్రతి స్కానింగ్ సెంటర్ కు వచ్చే గర్భిణీ స్త్రీల పేర్లు ప్రభుత్వానికి తెలియపరచాలి.లేనియెడల ప్రభుత్వానికి తెలియపరచని స్కానింగ్ సెంటర్ లపై తగు చర్యలు ఉంటాయని తెలియపరిచారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో వయస్సు నిండని ఆడపిల్లల వివాహాలు జరగకుండా చూడాలి. ఒకవేళజరిగినట్లయితే వాటిపై ప్రభుత్వం ప్రత్యేకమైన నిఘా వ్యవస్థ ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ మేరీ క్యాథరిన్ ,పలాస సూపర్డెంట్ మరియు పీడియాట్రిషన్ డాక్టర్ తమ్మినేని పాపినాయుడు గైనకాలజిస్ట్ డాక్టర్ నాగ సుశీల, పలాస ఏపీ ఎన్జీవోస్ మరియు గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ ,ఐసిడిఎస్ సిపిఓ ఝాన్సీ శ్రీమతి కే పార్వతి, ఎస్. విజయలక్ష్మి,పి .మోహిని రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి ఆన్లైన్ తదితర అంశాలపై సమీక్ష...

- సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08:** జిల్లాలో భూ భారతి , ప్రభుత్వ భూములు , సాధా బై నామాలు , ఎస్ ఐ ఆర్ , మీ సేవ సేవలు , ధాన్యం కొనుగోలు , ఆన్లైన్ ద్వారా ఇసుక సరఫరా తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.బుధవారం రోజు మినీ మీటింగ్ హాల్ లో జరిగిన సమావేశం లో కలెక్టర్ మాట్లడుతూ భూ భారతి ద్వారా భూముల రికార్డులను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని అన్నారు. రైతులకు పారదర్శక సేవలు అందించాలని తెలిపారు. భూ సమస్యలు , వివాదాలు తక్షణమే పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో చర్యలు



చేపట్టాలని అన్నారు. సాధా బైనామాల సమస్య లను చట్టపరంగా పరిశీలించి , అర్హులైన వారికి న్యాయం చేయాలన్నారు. కార్యక్రమం కింద ఓటరు జాబితాలను ఖచ్చితంగా సవరించాలని , బూత్ స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షించాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను వేగవంతం చేయాలని , దరఖాస్తులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా పారదర్శకంగా సేవలు అందించాలని సూచించారు. జిల్లాలో పూర్తిగా ఆన్లైన్ ద్వారా ఇసుక రవాణా జరిగేలా మన ఇసుక వాహనం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని అమలు చేయాలని తహసీల్దార్ లకు సూచించారు. దీనివల్ల ఇసుక అక్రమ రవాణాకు ఆస్కారం ఉండదని అన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు సాఫీగా జరిగేలా చర్యలు తీసు కోవాలన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , రెవిన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి , శేఖర్ రెడ్డి , మండల తహసీల్దార్ లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్టార్ హీరో అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు ఘనంగా

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 8**




అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం పెద్దకొండ మర్రి గ్రామపంచాయతీ పరిధిలోని పెదకొండ మర్రి గ్రామంలో స్టైల్ స్టార్ అల్లు అర్జున్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన యువకుడు నరేష్ తన అభిమాన నటుడి పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టి అందరి ప్రశంసలు అందుకున్నాడు .గ్రామంలో ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న నరేష్, తనకు ఎంతో ఇష్టమైన హీరో అల్లు అర్జున్ పుట్టినరోజు వచ్చిందంటే ప్రతి ఏడాది ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, బాణాసంచా పేల్చి, కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంచిపెడుతూ వస్తున్నాడు. ఈ సంవత్సరం కూడా అదే ఉత్సాహంతో వేడుకలను నిర్వహించి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొల్పాడు.అంతేకాకుండా, తన సొంత కష్టంతో నిర్మించుకున్న ఇంటి పైభాగంలో అల్లు అర్జున్ సిగ్నేచర్ గుర్తును ఏర్పాటు చేయడం విశేషంగా నిలిచింది. దీనిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ నరేష్ అభిమానం ప్రశంసనీయమని కొనియాడారు.ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ, గత 7-8 సంవత్సరాలుగా తన అభిమాన హీరో జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నానని, అతనిపై ఉన్న ప్రేమతోనే ఈ కార్యక్రమాలు చేస్తున్నానని తెలిపారు. తనకు ఒక చిన్న కోరిక ఉందని తన అభిమాన నటుడితో ఒక్క ఫోటో దిగాలని ఎంతోకాలంగా ఆశిస్తున్నానని వెల్లడించాడు.మారుమూల గ్రామంలో నివసిస్తున్న తనలాంటి అభిమానిని కూడా గుర్తించి ఒకసారి కలిసే అవకాశం కల్పించాలని కోరుతూ, అల్లు అర్జున్‌పై తనకున్న అభిమానం ఎంతో గొప్పదని నరేష్ తెలిపాడు.గ్రామస్థులు మాట్లాడుతూ, నరేష్ ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గర్వకారణమని, యువతకు ఇది ఒక ప్రేరణగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

# చౌడేపల్లిలో ఘనంగా గంగ జాతర

**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 8:**అన్నమయ్య జిల్లాలోని మండల కేంద్రమైన చౌడేపల్లిలో గంగ జాతరను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం మొత్తం పండుగ వాతావరణంలో మునిగిపోయింది.జాతరలో భాగంగా రాత్రి అమ్మవారి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండుగలా నిర్వహించారు. కుమ్మర వీధి నుంచి కళ్యాణ గంగమ్మ ఆలయం వరకు అమ్మవారిని అందంగా అలంకరించి, పలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఊరేగింపుగా తీసుకువెళ్లారు. అనంతరం నడివీధిలో అమ్మవారిని ప్రతిష్ఠించి విశేష పూజలు చేశారు .రాత్రంతా మహిళలు జాగారం నిర్వహించి, పట్టణానికి నలుదిక్కులలో ఉన్న గ్రామదేవతలను పిండి దీపాలతో ఆరాధించారు. అలాగే గెరిగల మహోత్సవం కూడా భక్తులను ఆకట్టుకుంది.ఈ జాతర సందర్భంగా పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి, జనసేన నాయకుడు కోలా సోమశేఖర్, టీడీపీ సీనియర్ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, మాదిరాజు లక్ష్మీపతి రాజు తదితరులతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.గంగ జాతరను పురస్కరించుకుని పట్టణాన్ని విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. వివిధ దేవతల విగ్రహాలను విద్యుత్



దీపాలతో ఆకర్షణీయంగా తయారు చేయడం విశేషంగా నిలిచింది. భక్తుల కోసం నిర్వాహకులు పలుచోట్ల చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పుంగనూరు రూరల్ సీఐ సాయి ప్రసాద్, ఎస్సై చిన్న రెడ్డప్పల ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసులు తగిన చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో గంగ జాతర నిర్వాహకులు, కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌడేపల్లి గంగ జాతరలో అన్నదాన శిబిరం ఏర్పాటు



**మన ప్రజావాణి చౌడేపల్లి, ఏప్రిల్ 8** మండల కేంద్రం చౌడేపల్లిలో జరుగుతున్న గంగ జాతర సందర్భంగా భక్తులకు సేవలందించేందుకు అన్నదాన శిబిరాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన భోజనాల రెడ్డి ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మాదిరాజు ప్రదీప్ రాజు, లక్ష్మీపతి రాజు తదితరులు పాల్గొని శిబిరం నిర్వహణను అభినందించారు. గంగ జాతర సందర్భంగా భక్తులకు భోజన వసతులు కల్పించడం మంచి సేవా కార్యక్రమమని వారు పేర్కొన్నారు.ప్రతి సంవత్సరం గంగ జాతర సందర్భంగా భోజనాల రెడ్డి ప్రసాద్ భక్తులకు అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. యువత కూడా ఇలాంటి సేవా కార్యక్రమాల్లో ముందుకు వచ్చి సమాజానికి సేవ చేయాలని ఈ సందర్భంగా చల్లా రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అంగన్వాడీలలో ఆకస్మిక తనిఖీలు...

- పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించాలి.
- మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతిహోజ.







**యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 08:** మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ శృతి హోజ యాదాద్రి భువనగిరి జిల్లాలో బీబీ నగర్ అంగన్వాడి చెందిన అంగన్వాడీ కేంద్రాలు 5 , 6 మరియు రామునిగుండ్ల తండాను బుధవారం రోజు సందర్శించారు. డైరెక్టర్ అంగన్వాడి కేంద్రాల్లో ఉన్న పోషకాహార నిల్వలను పరిశీలించారు. పిల్లలు హాజరు శాతాన్ని పెంచాలని గర్భిణీ స్త్రీలు , బాలింతలు ఆరోగ్య లక్ష్మీ భోజనాన్నీ వినియోగించుకుంటున్నారా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారని , టీచర్లతో ఇంటరాక్ట్ అయ్యారు. పిల్లలతో ముచ్చటించారు. రామునిగుండ్ల తశీడా యొక్క సర్పంచ్ తో సంభాషించారు. నిర్మాణంలో ఉన్న చిల్డ్రన్స్ హోమ్ , సఖి ఓఎస్సి సెంటర్ భవనాలను పరిశీలించారు . ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి నరసింహ రావు , సిడిపిఓ శైలజ , సూపర్వైజర్లు టీచర్లు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి:

- సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 8:** రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సర్పంచి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య అన్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో పీఏసీఎస్ సర్వారం ఆధ్వర్యంలో నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆమె తహసిల్దార్ స్రవంతి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని న్యాయమైన మద్దతు ధరలు పొందాలని సూచించారు. గ్రేట్ ఏ ధాన్యానికి క్వింటాల్‌కు 2389/- , సాధారణ ధాన్యానికి 2369/- రూపాయల ధరలు నిర్ణయించబడినట్లు తెలిపారు. మధ్యవర్తులను ఆశ్రయించకుండా నేరుగా కేంద్రానికి ధాన్యం తీసుకురావడం ద్వారా రైతులు లాభపడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పెండింగ్ శ్రీనివాస్ గౌడ్, పీఏసీ చైర్మన్ డి. నారాయణస్వామి సీఈఓ గోపి, ఆర్ఐ ప్రవీణ్ ,ఏఈఓ త్రివేణి, వైస్ సర్పంచ్ సంజీవ్, వుల్లెందుల సతీష్ ఎడవల్లి వెంకటేశ్వర్లు రైతులు సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో సురక్షితమైన మాతృత్వ ప్రయోజన కార్యక్రమం



**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 8:** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సబ్ సెంటర్ నందు సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య గౌడ్ సమక్షంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా డాక్టర్ వి నరేష్ గారు అవగాహన కల్పిస్తూ గర్భిణీ స్త్రీల నమోదు, ప్రమాద సంకేతాలు గల గర్భిణీ స్త్రీల గుర్తింపు, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు,మందుల అవశ్యకత, పౌష్టికాహారం ,ప్రభుత్వ ఆసుపత్రిలో సహజ కాన్పు వల్ల ప్రయోజనం, ఆపరేషన్ వల్ల జరిగే నష్టం గురించి వివరించడం జరిగింది. పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం, నవజాత శిశువు సంరక్షణ,ఆరు నెలలు పాటు తల్లి పాలు త్రాగించడం, తదుపరి అదనపు ఆహారం అందించాలని,రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు త్రాగించాలని అవగాహన కల్పించడం జరిగింది. కుటుంబ నియంత్రణ తాత్కాలిక, శాశ్వత పద్ధతుల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్స్ ఎన్ అంజయ్య గౌడ్, వెంకటరమణ,యూ డి సి కలీం సెక్రటరీ నాగేశ్వరరావు బిల్ కలెక్టర్ వెంకన్న ఏఎన్ఎంలు కవిత అంజలి ఆశా కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

# దిశా సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై సమగ్ర సమీక్ష

- ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘు రామ్ రెడ్డి
- తాగునీరు, వైద్యం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
- మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్













**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 08):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దిశా సర్వసభ్య సమావేశం బుధవారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి అధ్యక్షత వహించారు.మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ కో-చైర్మన్‌గా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అంకిత్, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, దిశా కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. సమావేశం లో గత దిశా కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలు, వివిధ శాఖల అభివృద్ధి పనుల పురోగతి సమగ్రంగా సమీక్షించ బడింది. ఎంపీ రామ సహాయం రఘు రామ్ రెడ్డి జిల్లా అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని, ప్రతి శాఖ తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పనుల పురోగతిని నివేదికల రూపంలో ఎప్పటికప్పుడు సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్ పనులను వేగవంతం చేసి,గత నిర్ణయాలను తప్పనిసరిగా అమలు చేయాలని స్పష్టంగా సూచించారు.

ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంలో భాగంగా గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇస్తుందని, ఇప్పుడు కేవలం 60 శాతం మాత్రమే ఇచ్చే విధంగా మార్పు వచ్చి, మిగిలిన 40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా గృహ నిర్మాణ శాఖలో అనేక మార్పులు రావడం వలన పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో సమస్యలు తలెత్తుతున్నాయని, ఈ సమస్యల పరిష్కారం కోసం సమగ్ర చర్చ జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కీలకమని, ప్రతి పథకం లక్ష్యాలకు అనుగుణంగా లబ్ధిదారులకు సమయానికి ప్రయోజనాలు చేరేలా పర్యవేక్షణ పెంచాలని సూచించారు. వేసవి కాలంలో తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశారు.మణుగూరు, ఇల్లందు, భద్రాచలం, కొత్తగూడెం తదితర ప్రాంతాల ప్రభుత్వ ఆసుపత్రుల పరిశుభ్రత, ఆహార నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, అంబులెన్స్, డయాలసిస్ సేవల విస్తరణ, సికిల్ సెల్ అనీమియా, హెచ్పీవీ వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమాలపై అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి అని సూచించారు. మిషన్ భగీరథ, అమృత్ పథకాల కింద తాగునీటి సరఫరా, పైప్‌లైన్‌లీకేజీలను తొలగించడానికి ముందస్తు చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీలలో త్రాగునీటి సరఫరా పనులను సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారులు, ఆర్‌డబి, విద్యుత్ శాఖల పనుల ఆలస్యంపై ఆగ్రహం వ్యక్తం చేసి, ఐటీడీఏ నిధులతో చేపట్టిన పనులలో ఆలస్యానికి కారణాలను వివరించాలని అధికారులు నివేదికలు సమర్పించాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో కేంద్ర నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు.

మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై సమగ్రంగా చర్చించి, అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని, మారుమూల ప్రాంతాల వరకు త్రాగునీటి సరఫరా కల్పించాలని, ఆసుపత్రుల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయడం కోసం సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. దిశా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రాధాన్యతగా తీసుకుని వాటి అమలును వేగవంతం చేయాలని, ప్రతి శాఖ తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు సకాలంలో చేరేలా పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని, పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ పడకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరా, వైద్య సేవలు, విద్యుత్ వంటి ప్రాథమిక సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు.శాసన సభ్యులు తమ నియోజకవర్గ పరిధిలో అమలవుతున్న కేంద్ర ప్రభుత్వ పథకాల పురోగతిపై అధికారులు సమగ్ర వివరణ ఇవ్వాలని కోరారు. అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తదితరులు తమ నియోజకవర్గాల్లో పథకాల అమలు స్థితిగతులపై అధికారుల నుంచి సవివర నివేదికలు కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, అశ్వరావుపేట మున్సిపల్ చైర్ పర్సన్ శశికళ, డిఆర్డిఓ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, కొత్తగూడెం ఆర్డీవో మధు, దిశా కమిటీ సభ్యులు బుర్ర సురేష్, యేసుమని, స్వర్ణ జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏదుల రిజర్వాయర్ తో వనపర్తి నియోజకవర్గ ప్రజలకు ఫలితం ఏమి లేదు

- దీనికి సమాధానం చెప్పి తప్పేందని రాజీవ్ చౌరస్తాలో నేలకు ముక్కు రాయాలి
- కమిషన్లకు అలవాటు అయిన కొందరు బి ఆర్ ఎస్ నాయకులు రిజర్వాయర్ల పేరా రాద్ధాంతం
- ఎమ్మెల్యే తుడి మెగా రెడ్డి పేర్కొన్నారు








**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** గొల్లపల్లి రిజర్వాయర్ కావాలని జీవో నెంబర్ 105 తీసుకువచ్చింది ఎవరనీలి జూన్ 10 2015 బి ఆర్ ఎస్ పార్టీ వచ్చిన తర్వాత జీవోను తీసుకువచ్చిన నాయకులు నిండు రిజర్వాయర్లు పేరు రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు బుధవారం వనపర్తి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు పాలమూరు రంగారెడ్డి లో ఒక భాగమైంది ఏదుల రిజర్వాయర్ 2800 ఎకరాలలో రిజర్వాయర్ నిర్మాణం అయిందనీ ఆయన పేర్కొన్నారు ఏదుల రిజర్వాయర్ వనపర్తి నియోజకవర్గంలో నిర్మాణం అయిందే తప్ప దాని నుంచి వనపర్తి నియోజకవర్గానికి సంబంధించిన ఒక్క ఎకరాకు కూడా నీళ్లు అందే పరిస్థితి లేదన్నారు ముందు దీనికి సమాధానం చెప్పి తప్పు చేసినమని వనపర్తి అంబేద్కర్ చౌరస్తాలో ముక్కు నేలకు రాయాలని ఎమ్మెల్యే విమర్శించారు ఒక్క ఎకరానికి నీళ్లు తీసుకోవచ్చు అని అబద్ధపు మాటలు చెప్పడం ఎంతవరకు సమంజసం కాదన్నారు నీళ్లు తీసుకునేందుకే రెగ్యులేటర్ ఏర్పాటు చేశామని చెప్పే నాయకులు రెగ్యులేటర్ దాని కింద ఉన్న బుద్ధారం రిజర్వాయర్ లో ఎత్తు ఎంత అని ఆయన ప్రశ్నించారు రెగ్యులేటర్ ఏర్పాటు చేసిన వ్యక్తులు రిజర్వాయర్ ద్వారా ఇంత ఆయకట్టుకు సాగునీరు అందిస్తామని అలైన్మెంట్ ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు గొల్లపల్లి రిజర్వాయర్ అవసరం లేనప్పుడు 2015వ సంవత్సరంలో ఏదుల రిజర్వాయర్ నిర్మాణం తర్వాత 2016లో గో తీసుకువచ్చింది మీరు కాదా అని ఎమ్మెల్యే ప్రశ్నించారు అందుకు సంబంధించి ఆర్ వి అసోసియేషన్ వారి ద్వారా డ్రోన్ సర్వేలు నిర్వహించింది నిజం కాదా అని ఆయన అని ఆయన నిలదీశారు సర్వేకు డబ్బులు సరిపోడం లేదని అంటే మరో నాలుగు కోట్లు సర్వే కేటాయించిన మీరు కాదా అని ఆయన అన్నారు క్లి కి సంబంధించి 4 లక్షల 20వేల ఆయకట్టు ఉంటుందని, ఇందులో జొన్నలబొగడ, ఎల్లూరు, గుడిపల్లి ఉంటాయని ఈ మూడు రిజర్వాయర్ల కలిపి మూడు టీఎంసీల నీరు కూడా లేదని ఇందుకు సంబంధించి లైవ్ రిజర్వాయర్లు కావాలని 90 రోజుల్లో నీటిని ఎత్తిపోసుకుని స్టాక్ చేసుకునేందుకు మరో 40 రిజర్వాయర్లు 16 టీ ఏం సి కావాలని అప్పుడున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన విషయం మర్చిపోసి మాట్లాడుతున్నారని ఆయన గుర్తుకు చేశారు ఈ రిజర్వార్లకు సంబంధించి రూ. 4250 కోట్లు అవుతాయని సర్వే సంస్థ వెల్లడించడంతో అప్పటి ప్రభుత్వ ఆర్థిక తక్కువ బడ్జెట్ తో ఎక్కువ నీటి సామర్థ్యం గల రిజర్వాయర్లు మాత్రమే గుర్తించండి అని చెప్పడంతో 7 3 2019 రోజున అంతొద్దు 20 రిజర్వాయర్లను మాత్రమే కన్సిడర్ చేయండి 2,460 కోట్లు అవుతాయి వాటిని అప్రూవల్ చేయండి అని అప్పటి ముఖ్యమంత్రి చెప్పడంతో అధికారులు అధికారికంగా అప్లోడ్ చేసి ఉన్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ 20 రిజర్వాయర్లలో వనపర్తికి సంబంధించి గొల్లపల్లి రిజర్వాయర్ గోపాల్పేట, ఖిల్లా ఘణపురం రిజర్వాయర్, బుద్ధారం రిజర్వాయర్, బుద్ధారం స్టేజ్ 2 రిజర్వాయర్ , గట్లఖానాపురం రిజర్వాయర్, ఈ 6 రిజర్వాయర్లలో ఆరు నుంచి ఎనిమిది టిఎంసిల నీటి నిల్వ ఉంటుందని పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు ఇందుకు సంబంధించి ప్రతీది చేసింది ఆనాటి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులేనని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసింది ఏమీ లేదని అప్పుడున్న ప్రాజెక్టులనే ప్రస్తుతం నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు గత ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రాజెక్టులపైనే తాను అసెంబ్లీలో మాట్లాడానని అట్ల మాట్లాడిన దానికి ఇక్కడున్న కొంతమంది గత పాలకులు వారి చెంచాలతో రిజర్వాయర్లు వద్దంటూ దొంగ దీక్షలు చేయించడం విడ్డూరమని ఎమ్మెల్యే చెప్పారు ప్రభుత్వానికి ఎలాంటి వినతులు ఇవ్వకుండానే అనవసరమైన ధర్నాలు చేయడం సమంజసం కాదన్నారు ఇన్ని జీవోలు ఇచ్చింది అప్పుడున్న ఇరిగేషన్ శాఖ మాత్య హరీష్ రావు ని ఆయన గుర్తించారు వారి హయాంలో చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన కొంతమంది నష్ట పరిహారాలు ఇవ్వకుండా నాన్న ఇబ్బందులకు గురి చేసిన మీరు నేను నీతులు మాట్లాడడం సిగ్గుచేటు అన్నారు తొమ్మిదినర సంవత్సరాలలో అభివృద్ధి పేరు మీద వనపర్తి నియోజకవర్గంను ధ్వంసం చేశారని ధ్వజమెత్తారు వనపర్తి నియోజకవర్గం పునర్వ్యవస్థీకరణలో అప్పటి రాజు నిర్మించిన రిజర్ ర్లన్నీ డౌన్ స్ట్రీమ్ లోకి వెళ్లిపోయాయని కేవలం బుద్ధారం, బుద్ధారం స్టేజ్ టు, పోల్కే పహాడ్, గొల్లపల్లి రిజర్వాయర్ల నుంచి మాత్రమే వనపర్తి నియోజకవర్గానికి సాగునీరు అందుతుందని ఆయన పేర్కొన్నారు ఈ మేరకు ఈ రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టాలని నేటి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి విన్నవించి ఉన్నామని త్వరలోనే నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ విలేకరుల సమావేశంలో ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం--భద్రాద్రి కొత్తగూడెం గ్యాస్ పైపులైన్ పనులు వేగవంతం చేయాలి

● భద్రాద్రి జిల్లా కలెక్టర్ అంకిత్

**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (ఏప్రిల్ 08):** ఖమ్మం నుండి భద్రాద్రి కొత్తగూడెం వరకు సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) పైపులైన్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఈ మేరకు ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో బుధవారం రోజు సంబంధిత శాఖల అధికారులతో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్, మెగా డిస్ట్రిబ్యూటరీ సంస్థ క్వాలిటీ ఇంచార్జ్ రామకృష్ణతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పైపులైన్ రూట్ మ్యాప్, ప్రస్తుత పనుల పురోగతి, ఎదురయ్యే సవాళ్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర సమాచారం తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ అమలులో ఉన్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పైపులైన్ నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. భూసేకరణ, అనుమతుల మంజూరు, రోడ్ల తవ్వకాలు, ట్రాఫిక్ నియంత్రణ వంటి అంశాల్లో జాప్యం లేకుండా వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పించిన సింగిల్ విండో విధానం ద్వారా 24 గంటల్లో అనుమతులు పొందే విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, డిగ్ అండ్ రీస్టోర్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరతను నివారించడానికి పీఎన్జీ సరఫరాను త్వరితగతిన అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొంటూ, మెగా సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ సంస్థ సమన్వయంతో యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యత గల అంశంగా పరిగణించాలని తెలిపారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని అధికారులకు సూచించారు. ఈ ప్రాజెక్ట్‌కు నోడల్ అధికారిగా జిల్లా పౌర సరఫరాల అధికారి ప్రేమ్ కుమార్‌ను నియమించినట్లు తెలిపారు. శాఖల మధ్య సమన్వయం కోసం పరిశ్రమల శాఖను బాధ్యతలు అప్పగించినట్లు వెల్లడించారు. సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సిజిడి) జిల్లా స్థాయి కమిటీ సభ్యులు పీఎన్జీ సరఫరా లక్ష్య సాధనకు కృషి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ శ్రీనివాస్, ఆర్‌డబిఈఈ నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్లు, విద్యుత్ శాఖ ఎస్సీ మహేందర్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, పంచాయతీ అధికారి సుధీర్, సంబంధిత శాఖల అధికారులు, సిజిడి కమిటీ సభ్యులు, పాల్గొన్నారు.





# డంప్ యార్డ్ సమస్యపై కలెక్టర్ తో చర్చించిన వొడితల ప్రణవ్

● ఇప్పటికే మంత్రులతో,మున్సిపల్ శాఖ అధికారులతో ఈ విషయంపై పలుమార్లు చర్చించిన ప్రణవ్.



**జమ్మికుంట ఏప్రిల్ 8( ప్రజావాణి):**హుజూరాబాద్ పట్టణ శివారులోని సిర్సపల్లి ప్రాంతంలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ పై,జీవన ప్రమాణాలకు దూరంగా ఉండాలని,దాన్ని తరలించే విషయంపై జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో సుదీర్ఘంగా చర్చించారు హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం డంపింగ్ యార్డు వల్ల కలిగే నష్టాలనుపంటలకు తలెత్తే ఇబ్బందులనురైతులకు కలిగే నష్టాలనుజనావాసాలకు దూరంగా ఉండాలని తెలిపారు.దీనిపై ఇప్పటికే మంత్రులను,మున్సిపల్ శాఖ అధికారులను కలిసి పూర్తి వివరాలు అందజేశామనిదీనిపై మరోసారి అధికారులతో చర్చించాలని కోరారు.సానుకూలంగా స్పందించిన వారు పూర్తి నివేదిక తీసుకుంటానని తెలిపారు.

# మహిళ సంఘాల సభ్యులకుమహిళలకు కుట్టుమిషన్ నైపుణ్యంలో శిక్షణ కార్యక్రమం

● కార్తికేయ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ శరత్ కుమార్, మెప్మా ఇంచార్జ్ టి.ఏం.సి మల్లేశ్వరీ మున్సిపల్ కమిషనర్



**జమ్మికుంట ఏప్రిల్ 8 (ప్రజావాణి):** జమ్మికుంట మున్సిపల్ చైర్మెన్ మొలుగు ప్రశాంత్ కుమార్, మెప్మా పిడి స్వరూప రాణి, కమిషనర్ మహమ్మద్ అయాజ్ ల ఆదేశాల మేరకు మహిళ సంఘాల సభ్యులకు ఉచిత కుట్టుమిషన్ నైపుణ్యంలో మెలుకువలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు మంగళవారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కార్తికేయ ఇనిస్టిట్యూట్ చైర్మెన్ శరత్ కుమార్, మెప్మా ఇంచార్జ్ టి.ఏం.సి మల్లేశ్వరీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక తీసుకుని సంఘ సభ్యులకు ఉపాధి కల్పించే ఒక్క ప్రత్యేక కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మహిళలు ఇంటి వద్ద టైలరింగ్ చేస్తూ ఉంటారని దానిలో నైపుణ్యం పెంచేందుకు ఇది ఒక్క గొప్ప అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో 41మంది సభ్యులకు శిక్షణ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నాలుగు రోజులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ నిర్వాహకురాలు సాధన మెప్మా సి.ఎల్.అర్పిలు జ్యోతి మంజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి తొలి దశ ఆలయ అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

● ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

**భద్రాచలం/మన ప్రజావాణి (ఏప్రిల్ 08):**భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి పనుల పురోగతిపై దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్,దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఆర్కిటెక్ట్ కృష్ణ మూర్తి కలిసి బుధవారం రోజు హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఐడీఓసీ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ అంకిత్, దేవస్థానం ఈవో దామోదర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అభివృద్ధి పనులను చేపడుతోందని తెలిపారు.శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించిన విషయాన్ని గుర్తుచేశారు.మూడు దశలలో చేపట్టనున్న ఈ ఆలయ అభివృద్ధి పనుల్లో భాగంగా మొదటి దశ పనులను గోదావరి పుష్కరాల నాటికి పూర్తి చేసే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఇందుకోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు తక్షణమే పూర్తి చేసి, వచ్చే వారంలోనే నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనుల ప్రారంభానికి ముందు నిత్యకళ్యాణ మండపం, దాసాంజనేయస్వామి మండపం, చిత్రకూట మండపం, దేవస్థానం కార్యాలయం, తూర్పు ప్రసాద కౌంటర్లు, మ్యూజియం, అద్దాల మండపం వంటి నిర్మాణాలను తొలగించాల్సి ఉండటంతో పాటు, ఆలయ నిత్య కార్యక్రమాలకు ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ భవనాల ఏర్పాటును వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.పనులకు అవసరమైన టెండర్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, నిర్దేశిత కాలవ్యవధిలో పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆలయ అభివృద్ధి పనులతో పాటు గోదావరి పుష్కరాల నిర్వహణకు అవసరమైన అన్ని సదుపాయాలను సమకూర్చుతూ, పుష్కర ఘాట్ల నిర్మాణం వంటి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ దేవస్థానం ఆలయ అభివృద్ధి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు. పనుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తామని, ఇందుకోసం ప్రత్యేకంగా నోడల్ అధికారిని నియమిస్తామని కలెక్టర్ వెల్లడించారు. అనంతరం సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పనుల అమలులో ఎటువంటి ఆలస్యానికి తావు లేకుండా వేగవంతంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఎక్కడైనా ఆలస్యం తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు. అదేవిధంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకొని, పనులను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఆర్‌డబి ఈఈ నాగేశ్వరరావు, దేవస్థానం డిఈ రవీంద్ర నాథ్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# ప్రగతి సింగారంలో కుల బహిష్కరణ



**ప్రజావాణి శాయంపేట :**మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఒకే కులానికి చెందిన కుటుంబాన్ని బహిష్కరణ చేయడం సిగ్గు చేటు అని దళిత బహుజన సంఘాలు అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఖండించడం జరిగింది. దళిత బహుజన సంఘాలు అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు కుల బహిష్కరణ కు గురైన మసికె లక్ష పతి కుటుంబాన్ని పరామర్శించి జరిగిన విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దళిత బహుజన అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు మాట్లాడుతూ ఈ దేశంలో స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడిచినప్పటికీ కుల కట్టుబాట్లతో బహిష్కరణ చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. కులంలో ఏమైనా తప్పు జరిగితే దాన్ని సరిచేసి కలిసికట్టుగా ఉండే విధంగా చొరవ చూపాలి కానీ కులంలో ఉన్న కట్టుబాట్లు పాటించలేదని బహిష్కరణ చేయడం సమంజసం కాదని తెలిపారు. ఒక కులం వారు మరొక కులాన్ని బహిష్కరించడం చూసాం కానీ ఒకే కులానికి చెందిన కుటుంబాన్ని బహిష్కరించడం మంచి పరిణామం కాదని వాపోయారు. ఇకనైనా భవిష్యత్తులో ఇలాంటి పరిణామాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం అధికారులు మరియు సామాజిక ఉద్యమ మేధావుల పై ఉందని ఈ విషయాలపై తప్పు,ఒప్పులు తెలుసుకొని అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన అంబేద్కర్ ఉత్సవ కమిటీ నాయకులు మారపల్లి క్రాంతి కుమార్, అరికిల్ల దేవయ్య, మొగ్గం సుమన్, మారేపల్లి విజయ్ కుమార్, మారపల్లి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ చేసిన జవాన్ కు ఘన సన్మానం

**నసురుల్లాబాద్ ఏప్రిల్ 8 (ప్రజావాణి)** నస్రుల్లాబాద్ మండల పరిధిలో మైలారం గ్రామానికి చెందిన మంగలి కార్తీక్ 17 ఏళ్లగా దేశ సరిహద్దులను కాపాడే వీర సైనికుడిగా విశేష సేవలు అందించి పదవి విరమణ చేశారు. బుధవారము నసురుల్లాబాద్ నుండి బైక్ ర్యాలీ, డీజే, తో స్వాగతం సుస్వాగతం అన్నారు. పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించారు. శ్రీ సాయి విద్యానికేతన్ విద్యార్థులతో జై భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మంగలి కార్తీక్ మాట్లాడుతూ దేశానికి సేవ చేసే అవకాశం రావడం అదృష్టం కార్తీక్ అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, త్యాగం, చేసి, సరిహద్దులు విధులు నిర్వహించి, విరమణ అనంతరం గ్రామానికి తిరిగి వచ్చిన వీరుడికి గ్రామస్తులు పూలమాలలు వేసి ర్యాలీగా నిర్వహించారు.అనంతరం గ్రామానికి తిరిగి వచ్చిన వీరుడికి గ్రామస్తులు శాలువతో సన్మానం నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. గ్రామపంచాయతీ వద్ద గ్రామ పెద్దలు, యువకులు ఘనంగా సన్మానం చేశారు. మంగలి కార్తీక్ గత 17 సంవత్సరాల ఉద్యోగ రీత బోర్డర్ సైనికుడుగా చేరి దేశ రక్షణలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని దేశ రక్షణ దైవంగా కుటుంబాన్ని వదిలేసి 17 సంవత్సరాలుగా ఢిల్లీ, శ్రీనగర్, జమ్మి కాశ్మీర్, పఠాన్, ఉత్తరకాండ, వివిధ రాష్ట్రాలలో ఏ స్వార్థం లేకుండా దేశద్రోలను గడగడ లాడించి అనుకున్న లక్షణాన్ని పూర్తిచేసుకుని స్వ గ్రామానికి చేరుకున్నారు సంవత్సరాల పాటు దేశాన్ని రక్షించిన తర్వాత ఇప్పుడు ప్రేమ శాంతి విశ్రాంతి అనే రక్షణను ఆస్వాదించి సమయం వచ్చింది. మీకు సంతోషకరమైన పదవి విరమణ శుభాకాంక్షలు. మీరు యూనిఫాంలో నిజమైన హీరోగా నిలిచారు. ఇప్పుడు మీరు మీ సేవలను విరమించుకుంటున్న. తరుణంలో. జీవితం అంతులేని ఆనందాన్ని, విశ్రాంతిని ప్రసాదిం చుగాక మీరు మీ దేశ సేవలో ఏ గర్వాన్ని ఆనందాన్ని పంచారో మీ పదవి విరమణ కూడా అదే గర్వం ఆనందంతో నిండి పోవాలని ఆశిస్తున్నాను ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలచంద్ర రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పెరక శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ ప్రభాకర్ రెడ్డి.గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.




# భద్రాచలంలో ఏప్రిల్ 10న ఆదివాసి సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం.

● కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ.

● హాజరుకానున్న రాష్ట్ర మంత్రి సీతక్క




**భద్రాచలం మన ప్రజావాణి (ఏప్రిల్ 08):** భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన భవన్ లో ఏప్రిల్ 10 (శుక్రవారం) ఆదివాసీ సాంస్కృతిక ఆత్మీయ సమ్మేళనం, కోయ ఇలవేల్పుల చరిత్ర పుస్తకావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక ఒక ప్రకటనలో తెలిపింది. ఈ వేడుకకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మాత్యులు ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని వెల్లడించారు. వీరితో పాటు పలువురు శాసనసభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా ఉన్నతాధికారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు, ఆదివాసి పెద్దలు తదితరులు పాల్గొంటున్నందున ఆదివాసి గిరిజన సంఘాల ప్రతినిధులు, ప్రజలు అత్యధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని కోరుతున్నారు.

# వి.టి.సి సెంటర్‌లో నేత్రదానంపై అవగాహన సదస్సు

● నేత్రదానం మరణానంతరం కూడా వెలుగు పంచే మహత్తర సేవ ● లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకటరమణారెడ్డి

**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 08:**రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి వి.టి.సి సెంటర్‌లో సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర అవయవ దానం పై అవగాహన సదస్సు నిర్వహించారు.సింగరేణి వి.టి.సి సెంటర్‌లో ఐటీఐ అప్రెంటిస్ ట్రైనింగ్ పొందుతున్న అభ్యర్థులకు నేత్రదానం ప్రాముఖ్యత,దాని ద్వారా సమాజానికి కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ డైరెక్టర్ వెంట వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ...నేత్రదానం అత్యంత మహత్తరమైన దానం అని,మనం మరణానంతరం కూడా మరో వ్యక్తికి చూపు ఇవ్వగలిగే గొప్ప సేవ ఇదేనని అన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని,సమాజంలో అవగాహన పెంచడం మన అందరి బాధ్యత అని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ కార్యదర్శి లింగమూర్తి,మాజీ జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, సలహాదారు నూక రమేష్, అప్రెంటిస్ ట్రైనింగ్ సెంటర్ ఫ్యాకల్టీ సాంబయ్య, పాల్గొన్నారు.ట్రైనింగ్ అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.





# చలివేంద్రం ప్రారంభించిన సర్పంచ్

**గరిడేపల్లి ప్రజావాణి ఏప్రిల్ 8** గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామపంచాయతీ పరిధిలో శ్రీ కటికం వేణు సర్పంచ్ చలివేంద్రం ప్రారంభించడం జరిగింది సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పడం జరిగినది ఈ కార్యక్రమం లో గ్రామ ప్రజలు ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు



# యుద్ధం పేరుతో బారీగా ధరలు పెంచారు

- వంటింట్లో సల సలా కాగుతున్న వంట నూనెల ధరల మంటలు.
- గ్యాస్ ధరలు పెంచి సరఫరా లో అవినీతి జరుగుతుంది
- 45 రోజులకు ఒక సిలెండర్ ఇదే ఎలా సాధ్యము
- మందులు,నిత్యావసర ధరలు పెరిగాయి.
- ఆర్థిక.ఇబ్బందుల్లో సామస్య మధ్య తరగతి వర్గాలు?

**పలాస ప్రజావాణి ప్రతినిధి :** అమెరికా ఇజ్రాయిల్ కలసి ఇరాన్ పై యుద్ధము వలన సామాన్య మధ్యతరగతి వర్గాలకు భారీగా ఎత్తున గందర గోళం లో ఉన్నారు..ముఖ్యంగా గ్యాస్ ధరలు పెంచేసి సరఫరా చేయడంలో ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు ,అలాగే దీంతో సామాన్య మధ్యతరగతి ప్రజలకు మరో అర్థిక ఇబ్బంది పెడుతున్న సమస్య గా వంటనూనెలు ధరలు భారీగా పెంచారు.దీనికి తోడు నిత్యవసర సరుకులు ధరలు కూడా భారీగా పెంచి వంటింట్లో ఆర్థిక మంటలు రేపారు.. దీనికి తోడు మందులు ధరలు కూడా భారీగా పెరుగుతున్నాయని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. 45 రోజుల యుద్ధం వల్ల. సామాన్య, మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలు కొత్త అర్థిక అవస్థల్లో పడ్డారు..

ఉద్దానం లో ఉపాధి లేదు

ఆదాయము. అంత అంత మాత్రమే?

రెక్కాడితే గాని కుటుంబాలు గడవని ఉద్దాన ప్రాంత ప్రజలకు యుద్ధము వల్ల పెరిగిన గ్యాస్ ధరలతో పాటు నిత్యవసర సరుకులు ధరలు కూడా భారీగా పెరిగాయని వినియోగదారులు వాపోతున్నారు.ఇక్కడ కుటుంబాలకు అవసరమైనా గ్యాస్ సిలిండర్ సరఫరా చేయడం లేదని దీంతో వంటకోసము వంట చేరుకుని వాడుతున్నామని బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు.

గ్యాస్ ధరలు ఎమ్మర్పి కంటే అధిక ధరలు వసూలు చేస్తున్నారు










అధిక ధరలు వసూలు చేస్తున్న గ్యాస్ డెలివరి వ్యాన్ డ్రైవర్లు .. ఎమ్మార్పీ ధర కంటే అధికంగా వసూలు చేస్తున్నారని వినియోగదారులు వాపోతున్నారు..గ్యాస్ ధర బిల్లు 944 రూపాయలు కు బిల్లుకు అదనంగా 40 నుంచి 60 రూపాయలు వసూళ్లు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి..

ఓటీపీ వచ్చినా గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు ఇవ్వరా?

పేద మధ్యతరగతి ప్రజలు గ్యాస్ సిలిండర్ బుక్ చేసిన వారికి ఓటిపి రాలేదని తప్పుగా చెప్పి నిజమయిన గ్యాస్ వినియోగదారులకు చుక్కలు చూపిస్తున్నారు..

పలాస మున్సిపాలిటీ లో గ్యాస్ అందక ఇబ్బందులపై ప్రదాన ఆఫీసర్లు పట్టించుకోరా ?

పలాస నియోజకవర్గంలో యుద్ధం పేరుతో గ్యాస్ లబ్ధిదారులు బుక్ చేసిన బాధితులకు అందకపోవడము తో బాదితులు అవేదన వ్యక్తము చేస్తున్నారు. ఇంత జరుగుతున్న మున్సిపాలిటీ కు చెందిన కమీషనర్ గానీ సివిల్ సప్లయ్ అధికారులు ఎందుకు మౌనము గా ఉన్నారని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి కైన నిజాలను బయటకు తేవాలని వినియాయగ దారులు పేర్కొంటున్నారు..

# ఎండాకాలం వేళ ఇబ్బందులు పడుతున్న సింగరేణి కార్మికులు

- బిజెపి నాయకుడు మొలుమూరి శ్రీనివాస్.



**రామగిరి,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 08 :** రామగిరి మండలం సెంటనరీ కాలనీలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ... ఆర్ జి త్రీ లో అధికారుల ఆగడాలు ఎక్కువ అవుతున్నాయని,సింగరేణి కార్మికుల నివాసాల్లో వారి కుటుంబ సభ్యులున్న మీరు ప్రైవేటు వారని చెప్పి వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు.కరెంటు కట్ చేయడం,నీళ్లు కట్ చేయడం,కార్మికులకు పీనల్ రెంట్ వేయడం ఇది ఎక్కడి న్యాయం.సింగరేణి కంపెనీలో 11 డివిజన్లలో ఎక్కడ లేని ఈ పద్ధతి ఇక్కడ నడవడం విడ్డూరమని,అధికారులు సింగరేణి కంపెనీలో పని చేస్తున్నామని మరిచిపోయి మాకే అధికారం ఉన్నదని ఇష్టరాజ్యాంగ వ్యవహరించడం సరికాదని, అధికారుల అడుగులకు మడుగులోత్తుతున్న యూనియన్ నాయకులు గుర్తింపు సంఘం,ప్రాతినిధ్య సంఘం కార్మిక కుటుంబాలను ఇబ్బంది పెడితే కూడా మాట్లాడకపోవడం బాధాకారం అన్నారు.ఆర్జీత్రీ లో అనేకమైన సమస్యలున్న తాగునీటి శుభ్రత,కార్మికుల సంక్షేమం మరిచి కేవలం కార్మికులను ఇబ్బందులకు గురి చేసే విధంగా అధికారులు వ్యవహరించడం సరైనది కాదు.వందల క్వార్టర్స్ ఖాళీగా,శిథిల వ్యవస్థ లో ఉన్నాయని,వాటిని పట్టించుకోకుండా కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేయడం ఎండాకాలం అని కూడా చూడకుండా పిల్లలకు పాఠశాలలు నడుస్తున్నాయని చూడకుండా,కార్మిక కుటుంబాలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని.సింగరేణి ఆర్జీ త్రీ లో ఉన్న జి.ఎం, పర్సనల్,ఎస్టేట్ అధికారుల తీరు మారకపోతే భారతీయ జనతా పార్టీ తరఫున జి.ఎం ఆఫీస్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

# ప్రయివేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల కరపత్రం...

- గత సంవత్సర పాఠశాల కార్యక్రమాలతో ముస్తాబు..
- ఆవిష్కరించిన తహసీల్దార్ కరుణశ్రీ, విద్యాధికారి నోముల యాదగిరి...









**ప్రజావాణి//నాగార్జున సాగర్// ఏప్రిల్ 08:** నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలం కొప్పోల్ ప్రాథమిక పాఠశాల కరపత్రాన్ని బుధవారం తహసీల్దార్ కరుణశ్రీ, విద్యాధికారి నోముల యాదగిరి విడుదల చేశారు.ప్రయివేటు పాఠశాలలకు దీటుగా గత సంవత్సరంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలతో కరపత్రాన్ని రూపొందించారు.ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కరపత్రాన్ని రూపొందించుటకు సహకరించిన ధాత శ్రీ ఆంజనేయ ఫర్టిలైజర్ యజమాని కన్నెబోయిన వెంకన్నకు పాఠశాల హెడ్ మాస్టర్ సునీత ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అడ్డుకొండ భూమి పేదలకే చెందాలి..

- 558 ఎకరాల అడ్డుకొండ భూమి పేదలకే దక్కాలి
- ఆంధ్ర ప్రదేశ్ రైతుకూలీ సంఘము రాష్ట్ర నేత కార్మికుల ఆంజనేయులు




**పలాస ప్రజావాణి ప్రతినిధి :** కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం మల్లిశాల-కే. గోపాలపురం మధ్యలో ప్రభుత్వం పోరంబోకు అయిన 558 ఎకరాల అడ్డుకొండ భూమీ పేదలకే దక్కాలని,అవి దక్కేవరకు పోరాటం ఆగదని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు కే. గోపాలపురం లో నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం ఆధ్వర్యంలో దశాబ్దాల కాలంగా ఈ భూమి కోసం రెండు గ్రామాల టఎస్సీ, ఎస్టీ, బీసీ,ఓసిఊ పేదలు ఎండనక వాననక,రాత్రి పగలు ఈ భూమిలో రాళ్లు,రప్పలు, తుప్పలు కొట్టి బాగు చేసుకుని ఉన్నారని ఆయన తెలిపారు అప్పటినుండి ఈ భూమి కోసం గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిరసనలు,ర్యాలీలు,ధర్నాలు పోరాటం,చేస్తూనే ఉన్నారని, ఆ పోరాటంలో పేద ప్రజలపై అగ్రవర్ణ భూస్వాములు అక్రమ కేసులు బనాయించి, కోర్టులు తిప్పారని, ఇప్పటికీ తిప్పుతున్నారని,దాడులు కూడా చేయించారని ఆయన తెలిపారు. అయితే ఈ భూమిలో ఇండస్ట్రియల్ హబ్ పెడతామని చెప్పడం చాలా దారుణమైన నిర్ణయం అని, ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు.ఇన్ని దాడులు, నిరసన కార్యక్రమాలు, కేసులు జగ్గంపేట నియోజకవర్గ ప్రజా ప్రతినిధి వారికి తెలియదా? అని ప్రశ్నించారు . అడ్డుకొండ భూమి మల్లిశాల, కే.గోపాలపురం గ్రామాల పేద ప్రజలకు రెండు ఎకరాలు చొప్పున దక్కేవరకు తమ పోరాటాన్ని ఆపమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు కే. రామలింగేశ్వర రావు, వెంకటేశులు, అప్పారావు, పోచమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**రాయికల్ :ఏప్రిల్ 08 (ప్రజావాణి) :** రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామంలో దాసరి సత్యనారాయణ- లలిత ల గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొని వారి పూజ కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి దేవుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.అనంతరం జీవన్ రెడ్డి ను గృహ యజమాని దాసరి సత్యనారాయణ-లలిత ను సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోపి మాధవి రాజారెడ్డి,సర్పంచ్ తలారి నాగమణి-రాజేష్, నాయకులు మహమ్మద్ బాష, బూస గంగ మల్లయ్య,అనుమల్ల సత్యనారాయణ,కోల వేణు,తిరుపతి,బాబు నారాయణ, చిన్నకిష్టయ్య, శివనందం,ప్రణయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పరామర్శ గ్రామానికి చెందిన మ్యాకల రాజేశం గత ఇరవై రోజుల క్రితం గల్ఫ్ దేశం నుంచి వచ్చి ఆరోగ్యం బాగ లేక పోవడంతో వచ్చిన వెంటనే ఆరోగ్యం బాగు చేయించుకోవడం కొరకు హైదరాబాద్ వెళ్లి గురునానక్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్ యందు బైపాస్ సర్జరీ చేయించుకుని ఇంటికి వచ్చాడని తెలుసుకున్న మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆయన ఇంటి వద్దకు వెళ్ళి పరామర్శించి ఆయన బాగోగులు అడిగి తెలుసుకొని ధైర్యం అందించారు.అదే కాలనీకి చెందిన మహిళలు వార్డు యందు సిమెంట్ రోడ్డు వేసారు కానీ మురికి కాలువలు నిర్మించాలని కోరారు.వర్షాలు కురిసే సమయంలో అక్కడ ఉన్న మా అందరి ఇండ్లకు వర్షం నీరు వస్తుందని బాగ ఇబ్బందులకు గురవుతున్నమని వెంటనే మురికి కాలువలు నిర్మించాలని కోరారు.వారి వెంట గ్రామ నాయకులు పాల్గొన్నారు.





# ఆర్ జీవన్ జీఎంను కలిసిన దుబ్బ పల్లి సర్పంచ్.

- ఎర్రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు.



**దుబ్బపల్లి. మన ప్రజావాణి.** ఈరోజు దుబ్బపల్లి గ్రామ సర్పంచ్ ఎ రవెల్లి కృష్ణవేణి నరేష్ రావు గారు ఆర్ జీవన్ జీఎం లలిత్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు అలాగే కృష్ణవేణి నరేష్ రావును కూడా జిఎం గారు శాలువాతో సన్మానం చేశారు దుబ్బపల్లి చిల్లపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులు లేనందున పేద ప్రజలు ఇబ్బంది పడుతున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుడుదుల రవి గారు రాష్ట్ర మంత్రివర్యులు దుద్ది ల్ల శ్రీధర్ బాబు గారిని ఫోన్లో సంప్రదించి జీఎం గారికి ఫోన్ ద్వారా చెప్పించడం జరిగింది వెంటనే స్పందించిన జీఎం గారు ఫారెస్ట్ వాళ్లకు చెప్పి సింగరేణి ప్లాంటేషన్లో ఉపాధి హామీ పనులు ఇవ్వాల్సిందిగా చెప్పడం అలాగే ఎస్టీ కాలనీలో కమాన్ కావాలని చెప్పడం జరిగింది ఉద్యోగంలేని నిరుద్యోగులకు వి టి సీ ఇవ్వాలని గ్రామానికి ఫంక్షన్ కోసం ఫంక్షన్ హాల్ కావాలని అలాగే మహిళలకు టెన్త్ ఇంటర్మీడియట్ చేసిన వారికి సొంతంగా కొన్ని పనులు చేసుకుని జీవించే విధంగా కొన్ని సలహాలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు నరేష్ రావు రామస్వామి పాల్గన్నారు

# నల్లాల బావి నీటి చౌర్యం .. అధికార పార్టీ నేతల అక్రమ సాగు!

- గ్రామస్తులకు చుక్కనీరు కరువు.. వరి పొలానికి యథేచ్ఛగా పంపింగ్.
- చర్యలు తీసుకోవాలని ఖాదర్‌పేట గ్రామస్తుల డిమాండ్.

**చెన్నారావుపేట ఏప్రిల్ 8 (ప్రజావాణి):** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్‌పేట గ్రామంలో అధికార పార్టీ నాయకుల అక్రమాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. వేసవి కాలంలో గ్రామస్తుల గొంతు ఎండిపోతుంటే, ప్రజాప్రతినిధులు మాత్రం ఊరి ఉమ్మడి నీటిని తమ సొంత ప్రయోజనాల కోసం మళ్లించు కుంటున్నారు. గ్రామానికి తాగునీరు అందించాల్సిన నల్లాల బావి నీటిని అధికార పార్టీ నాయకుడు, గ్రామ సర్పంచ్ భర్త గూడ మహేందర్ తన అనుచరుడైన మరో రైతు వరి పొలానికి అక్రమంగా తరలిస్తూ నీటి శౌర్యం (చౌర్యం) చేస్తున్నారు. గత వారం రోజులుగా గ్రామంలో నీటి సరఫరా నిలిచిపోవడంతో మహిళలు,వృద్ధులు గుక్కెడు నీటి కోసం అల్లాడుతున్నారు. గ్రామస్తుల ఇబ్బందులను గాలికి వదిలేసిన సర్పంచ్ భర్త, అధికార బలంతో నల్లాల బావి నుండి నీటిని మోటార్ల ద్వారా పంపింగ్ చేస్తూ తన స్నేహితుడి పొలానికి మళ్లిస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా సాగుతున్న ఈ తతంగంతో బావిలో నీటి మట్టం అట్టడుగుకు చేరుకుంటోంది.ఊరి ప్రజలకు నీళ్లివ్వాల్సిన వారే ఇలా నీటిని దొంగిలించడం ఏంటని? గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారుల అండదండలు ఉన్నాయనే ధీమా తోనే ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారని బాహాటంగానే విమర్శిస్తున్నారు.ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన నీటిని వ్యక్తిగత లాభం కోసం వాడుకుంటున్న సర్పంచ్ భర్త గూడ మహేందర్‌పై మరియు అతనికి సహకరించిన వారిపై ఉన్నతాధికారులు తక్షణమే విచారణ జరిపించాలని గ్రామస్థులు డిమ్యాండ్ చేస్తున్నారు.




# మాజీ మంత్రినీ మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మీదేవిపల్లి మండల బిఆర్ఎస్ నాయకులు



**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (ఏప్రిల్ 08):** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ని వారి నివాసంలో బుధవారం రోజు మర్యాదపూర్వకంగా కలిసిన లక్ష్మీదేవిపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కొట్టి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, గట్టుమల్ల సర్పంచ్ బట్టు కనకరాజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడానికి మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరామని సర్పంచ్ కనకరాజు తెలిపారు.

# గోదావరిఖని ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ భవనం ప్రారంభం





**ప్రజావాణి// గోదావరిఖని** రామగుండం, ఏప్రిల్ 08: గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్ల వ్యయంతో నిర్మించిన క్రిటికల్ కేర్ భవనాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన సదుపాయాలతో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని తెలిపారు. గతంలో రోజుకు 200 మంది మాత్రమే ఓపీ సేవలు పొందగా, ప్రస్తుతం అది 1500 మందికి పెరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ ఎల్లయ్య, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విజనరీ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

● యువత ఏకగ్రీవ నిర్ణయం.. అధ్యక్షుడిగా గద్దల ప్రశాంత్




**చెన్నారావుపేట ఏప్రిల్ 08 (ప్రజావాణి):** గ్రామ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని ఆ దిశగా యువత ఐక్యంగా ముందుకు సాగాలని గ్రామ సర్పంచ్ ననుమాస కరుణాకర్ అన్నారు మండల పరిధిలోని పాత మొగ్దుంపురం గ్రామంలో సోమవారం అంబేద్కర్ విజనరీ యూత్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో యువత అంతా కలిసి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా గద్దల ప్రశాంత్ ఉపాధ్యక్షుడిగా అల్వాల శ్రీ పాల్, ప్రధాన కార్యదర్శిగా పరికి నవీన్ లు ఎన్నికయ్యారు. వీరు ఈ సందర్భంగా బాధ్యతలు స్వీకరిస్తూ గ్రామ ప్రగతికి, యువత సంక్షేమానికి కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఎన్నికల అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అసోసియేషన్ నూతన లోగోను నాయకులు, యువత కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ననుమాస కరుణాకర్, ఉపసర్పంచ్ అల్వాల శ్రీనివాస్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ననుమాస వీరస్వామి, వార్డు మెంబర్ జన్ను రమేష్, మాదాసి రమేష్, ఎండి పెరోజ్, మాదాసి రాజేందర్, మాదాసు సునీల్, సుంకరి కత్తి, ఎస్.కె ఫిరోజ్, మాదాసి చింటు, అల్వాల కిక్కు తదితరులు పాల్గొన్నారు.

# నిచితార్థ వేడుకల్లో పాల్గొని కాబోయే దంపతులకు ఆశీర్వదించిన

● మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్




**జమ్మికుంట ఏప్రిల్ 8 (ప్రజావాణి):** కరీంనగర్ పట్టణంలోనీ పీకాక్ ఫంక్షన్ హాల్లో తన అల్లుడు చెన్నబోయిన మనోజ్ కుమార్ దివ్య నిచితార్థ వేడుకకు హాజరై కాబోయే దంపతులకు శు భాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ ఈ కార్యక్రమంలో బింగి విశ్వేందర్ శ్రీనివాస్.కందాల రాముగడ్డం దీక్షిత్.శివ తదితరులు పాల్గొన్నారు

# నవదంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**చెన్నారావుపేట ఏప్రిల్ 08 (ప్రజావాణి)**: మండల కేంద్రంలోని శంకరంతండా గ్రామపంచాయితీ పరిధిలోని వాయిల్ తండాలో బుధవారం జరిగిన వివాహ వేడుకకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామానికి చెందిన జరుపుల కీమా కుమార్తె అలివేలు మంగమ్మ – రాజుల వివాహ మహోత్సవానికి విచ్చేసిన ఆయన, నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. శుభకార్యాల్లో పాల్గొని ప్రజలతో మమేకం కావడం సంతోషంగా ఉందన్నారు. వివాహ వేడుకకు హాజరైన ఆయనకు వధువు కుటుంబ సభ్యులు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న, ఎన్నికల కన్వీనర్ మాజీ ఎంపీపీ జక్కా అశోక్, మండల యువ నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్, అమీనాబాద్ పీఏసీఎస్ చైర్మన్ మురహరి రవి, జల్లి సర్పంచ్ సుధాకర్, బానోత్ దేవా, వార్డు మెంబర్ హలవత్ రాజు, కిషన్, బాలు, వాలు, నవీన్, రమేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

● జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్



**రాయికల్: ఏప్రిల్ 08 (ప్రజావాణి):** క్షయ నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్.శ్రీనివాస్ అన్నారు. వడ్డేలింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తాట్లవాయి గ్రామంలో బుధవారం డిజిటల్ మొబైల్ ఎక్స్ రే మిషన్ తో క్షయ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఎక్రే మిషన్ సాయంతో గ్రామీణ ప్రాంతాల్లో సైతం ఎక్రే తీసి వెంటనే క్షయ నిర్ధారణ చేపడుతున్నామన్నారు.. దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే తేమడ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. సుమారు 46 మందికి పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నారాయణ, మండల వైద్యాధికారి సతీష్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు మాంకిడి శ్రీనివాస్, ఇల్లేందుల శ్రీనివాస్, ఎంఎల్ హెచ్ పి పద్మావతి, ఆరోగ్య కార్యకర్తలు, భూమయ్య లక్ష్మీనారాయణ, రేడియోగ్రాఫెర్స్, వికాస్, ఏఎన్ఎం లలిత తదితరులు పాల్గొన్నారు

# మంతిని డివిజన్ దళిత బంధు సాధన సమితి సమక్షంలో ప్రెస్ మీట్.




**మంథని. మన ప్రజావాణి.** మంథని లో ఈరోజు గత ప్రభుత్వం దళిత బంద్ పేరు పైన తెలంగాణ రాష్ట్రంలో 1,50,000 దళిత కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున దళిత బంధు కొనసాగిస్తే ఇప్పుడున్న అధికార కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ల ముందు మేము అధికారంలోకి వస్తే దళితులకు 12 లక్షలు ఇస్తామని రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క దళితుడికి అంబేద్కర్ అభయ హస్తం క్రింద 12 లక్షలు ఇవ్వలేదని ప్రతి ఒక్క అసెంబ్లీ సమావేశాల్లో నైనా దళితుల జోలే తీయనిది ఈ మేనిఫెన్ కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారికి మంథని గడ్డ నుండి డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని లేపి దళితుల ఐక్యత అంటే ఏమిటో చూపిస్తామని రాష్ట్ర దళిత బంధు సాధన సమితి క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు గద్దర్ శంకర్ మరియు మంథన్ డివిజన్ దళిత బంధు అధ్యక్షుడు ఊట్ల శ్రీను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో మంతని డివిజన్ దళిత సంఘం సీనియర్ నాయకులు మంథని లక్ష్మణ్ అవునూరి రాయలింగు మంత్రి రాజబాబు తోటపల్లి రాజబాబు గువ్వలరాజు సంపతి లు పాల్గొన్నారు

# నిర్ణీత షెడ్యూల్ ప్రకారం యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు పూర్తి చేయాలి

● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం టౌన్ ప్రతినిధి, మన ప్రజావాణి :** పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపట్టిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం పోనేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ పనుల నాణ్యతను, క్షేత్రస్థాయిలో భవనాల నమునా మ్యాప్ లను పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గం ప్రజలకు ఎంతో మేలు చేకూర్చే విద్యా వ్యవస్థలో ప్రపంచానికి పోటీ పడే విధంగా మన విద్యార్థులను తయారు చేసుకునేందుకు అవసరమైన ప్రణాళికలు, మౌళిక వసతులు ఏర్పాటు చేసుకోవాలని , భవిష్యత్తులో ఉత్తమమైన చదువు అందించే ఉద్దేశంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లను ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు విద్యను అందించేందుకు సమీకృత విద్యా సంస్థలను ఏర్పాటు చేసే సంకల్పానికి అధికారులు సమన్వయంతో పని చేసి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లా పరిధిలో ఐదు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు మంజూరు అయి నిర్మాణ పనులు జరుగుతున్నాయని తెలిపారు. సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు విద్యలో సమూలమైన విప్లవాత్మకమైన మార్పులు తీసుకు వస్తాయని, పేద పిల్లల బంగారు భవిష్యత్తుకు నాణ్యమైన నిర్మాణ పనులతో పూర్తి చేసి సకాలంలో అందించేలాగ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి పిల్లలకు అందుబాటులో తీసుకురావాలని, నిర్ణిత షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయాలని, పనుల పురోగతి వివరాలను ఎప్పటి కప్పుడు నివేదికలు అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినయేందర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ కేజీ బి వి పాఠశాల ఆకస్మిక తనిఖీ

● రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** జిల్లాలో పర్యటిస్తున్న తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఖమ్మం రూరల్ కేజీ బి వి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో విడివిడిగా మాట్లాడి, వారికి అందుతున్న సౌకర్యాలు, విద్యా స్థాయి, మరియు వారి సమస్యల గురించి తెలుసుకున్నారు. పిల్లలకు బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కల్పిస్తూ, వారి పరిజ్ఞానాన్ని కూడా పరిశీలించారు. తరగతి గదులు మరియు వసతి గృహాన్ని సందర్శించిన కమిషన్ సభ్యులు, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు.

చిన్నారి' కార్యక్రమంపై ప్రశంసలు

స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా శక్తి కేంద్రాలు మరియు జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అమలు చేస్తున్న 'చిన్నారి' కార్యక్రమంపై కమిషన్ సభ్యులు వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పాఠశాలలు, కళాశాలల్లోని బాలికలకు లైంగిక దుర్వినియోగాలపై అవగాహన కల్పించడం, రక్షణ చర్యలను తెలియజేయడం వంటి చర్యలను అభినందించారు.

ఈ వినూత్న కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందుకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అడిషనల్ కలెక్టర్ కుమారి శ్రీజ జిల్లా యంత్రాంగాన్ని కమిషన్ సభ్యులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యులు చందన, సరిత, జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రామరావు , జిల్లా విద్యా శాఖ అధికారి చైతన్య జైని, జిల్లా బాలల సంరక్షణ అధికారి విష్ణు వందన, జిల్లా హబ్ కోఆర్డినేటర్ సమ్రీన్, రఘునాధపాలెం ఎంపీడీవో ఆషిక్ కుమార్, ఖమ్మం అర్బన్ వీరభద్రమ్మ, ఖమ్మం రూరల్ కమల ప్రియా, సిడిపిఓ రూబీ తదితరులు పాల్గొన్నారు. తదుపరి కమిషన్ సభ్యులు ఎన్ఎస్పి గెస్ట్ హౌస్‌లో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.

# జీవితాన్ని తీర్చిదిద్దేది స్వయంకృషి...స్వీయ ప్రతిభ..

- పుట్ట మధు పరిచయం కాకముందే ఆయన పేరుతో పరిచయముంది.
- క్రీడాకారులు పుట్ట మధు జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి.
- శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి.





**మంథని,మన సమగ్ర ప్రజావాణి ఏప్రిల్ 08 :** జీవితాన్ని తీర్చిదిద్దే ప్రధాన అంశాల్లో స్వయంకృషి.. స్వీయ ప్రతిభ ముఖ్యమని, జీవితాన్ని అర్థం చేసుకుంటే అర్థం అవుతుందని తెలంగాణ తొలి శాసనసభాపతి, శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూధనాచారి అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, భూపాలపల్లి జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణి రాకేష్‌లతో కలిసి ఆయన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తనకు పుట్ట మధూకర్‌తో 12ఏండ్ల నుంచే పరిచయం ఉందని, కానీ అంతముందు పదేండ్ల క్రితమే ఆయన పేరుతో పరిచయం ఉందన్నారు. పుట్ట మధూకర్ అనే వ్యక్తి నిర్విరామమైన ప్లేయర్ అని అభివర్ణించారు. పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్టు తరపున అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఒక పరమపవిత్రమైన కార్యక్రమాలని ఆయన అన్నారు. రాజకీయ నాయకుల వ్యక్తిగతమైన జీవితఅనుభవాలు పరిశీలిస్తే రకరకాల మనస్థత్వం కలవారు ఉంటారని, కానీ రాజకీయాన్ని సేవగా గెలుపు ఓటమిలకు అతీతంగా ప్రజల మధ్య ఉంటూ నా ప్రజలు అన్ని రంగాల్లో ముందుండాలని తపించే వాడే నిజమైన నాయకుడని, ఆ కోవకు చెందిన నాయకుడే పుట్ట మధూకర్ అన్నారు. క్రీడా రాజకీయ రంగాల్లో ఒకస్థాయికి ఎదిగిన వారు ఎవరి దయాదాక్షన్యాల మీద వచ్చిన వారు కాదని, స్వయంకృషి స్వీయ ప్రతిభతోనే ఎదిగిరాన్నది పుట్ట మధూ ఒక నిదర్శనమన్నారు. తల్లిలేని బిడ్డగా పుట్టుకతోనే ఆ బందం తెగిపోయిన వాళ్లు ఎన్ని రకాల క్షోభలను అనుభవించి తనను తాను చెక్కిన శిల్పంలా తయారు అవుతారని, అలాంటి శిల్పమే పుట్ట మధూకర్ అన్నారు. ప్రతి క్రీడాకారులు పుట్ట మధూకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ప్రతి క్రీడాకారులు తల్లిదండ్రులను గౌరవించడం నేర్చుకోవాలని, నీతి స్ఫూర్తి జీవితం అంటే ఏమిటనేది కొన్ని సందర్భాల్లో మాత్రమే నేర్చుకునే అవకాశం వస్తుందని, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నవారే నిజమైన వ్యక్తులుగా నిలుస్తారన్నారు. ఇరవై ఏండ్లుగా ఈ ప్రాంతంలో పుట్ట మధు పాత్రలేని రాజకీయం ఉందా అని ప్రశ్నించారు. ఒక్క వ్యక్తి సమాజాన్ని ఎంత గొప్పగా ప్రభావితం చేయవచ్చు అనేదానికి పుట్ట మధు నిదర్శనమన్నారు. అనేక ఏండ్ల క్రితం మనిషికి ఎంత టాలెంట్ ఉన్నా అద్భుతంగా ఎదగడానికి అనుకూలమైన వాతావరణం లేకుండెనని, కానీ ఈనాడు టాలెంట్ ఉంటే ప్రపంచ స్థాయిని శాసించే అవకాశాలు ఉన్నాయని, క్రీడాకారులు ఆ దిశగా ఎదుగాలని ఆయన ఆకాంక్షించారు.

ఐపీఎల్‌కు ధీటుగా ప్రీమియర్ లీగ్ నిర్వహించిండ్లు.....

పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే మంథని

పదిహేడు రోజుల పాటు 12 టీంలతో పుట్ట లింగమ్మ స్మారకంగా అందరి సహాకారంతో ఐపీఎల్‌కు ధీటుగా ఇక్కడ ప్రీమియర్ లీగ్‌ను నిర్వహించారని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తన తల్లి పేరున ఇంత గొప్పగా టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల్లో గెలిచిన వారు ప్రైజ్‌లు తీసుకువెళ్తే ఓడిన వారు మాత్రం మనసులు గెలుచుకుంటారని, వారి ఓటమి రేపటి గెలుపుకు నాంది అనేది గమనించాలని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

టీం వర్క్ ఉంటేనే గెలుపు సాధ్యం...

జక్కు శ్రీహర్షిణీ రాకేష్, మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్, భూపాలపల్లి.

ఎక్కడైనా టీం వర్క్ ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని క్రికెట్ నేర్పిస్తుందని భూపాలపల్లి మాజీ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షినీ రాకేష్ అన్నారు. మల్హర్ మండలం కొయ్యూరులో స్వర్గీయ పుట్ట లింగమ్మ స్మారకార్థం పుట్ట మధన్న ఫ్రెండ్లీ యూత్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని నియోజకవర్గ స్థాయి పుట్ట మధన్న ప్రీమియర్ లీగ్ సీజన్ వన్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఆమె సభాధ్యక్షత వహించి మాట్లాడుతూ.. ప్రీమియర్ లీగ్ అనేక కుట్రలను ఎదురించి పోరాడి ఫైనల్ మ్యాచ్‌ను పూర్తి చేసుకున్నామన్నారు. ఈ పోరాటం అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫైనల్ మ్యాచ్‌లో గెలిచిన పుట్ట మధన్న వారియర్స్ ప్రథమ, ఎంఎస్సార్ లియోన్స్ ద్వితీయ, రెబల్స్ టీం తృతీయ స్థానాల్లో నిలువగా వారికి బహుమతులను ముఖ్య అథితుల చేతులమీదుగా పంపిణీ చేశారు.

# బుమ్రానే వణికించిన వైభవ్ సూర్యవంశీ



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో నిన్న రాత్రి జరిగిన రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌లో యువకెరటాలు సంచలనం సృష్టించారు. రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్లు వైభవ్ సూర్యవంశీ, యశస్వి జైస్వాల్ విధ్వంసకర బ్యాటింగ్ చేశారు. సీనియర్ పేసర్లకు కూడా ఎలాంటి గౌరవం లేకుండా బౌండరీలు బాదేస్తూ అందర్ని ఆశ్చర్యానికి గురిచేశారు. తొలుత వర్షం కారణంగా నిన్న ఐపీఎల్‌లో రాజస్థాన్, ముంబై మధ్య జరిగిన మ్యాచ్‌ను 11 ఓవర్లకు అంపైర్లు కుదించారు. ఈ మ్యాచ్‌లో 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ.. విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. ఇప్పుడు అతడి ప్రదర్శనపై తెగ చర్చ జరుగుతోంది. టీమ్‌ఇండియా పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనూ తొలి బంతికే వైభవ్ అవలీలగా సిక్సర్‌గా మరల్చడం పట్ల అందరి దృష్టిని ఆకర్షించాడు. తొలి బంతికే సిక్సర్ కొట్టిన విధానం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. గౌహతి స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో జస్‌ప్రీత్ బుమ్రా, యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. బుమ్రా వేసిన తన మొదటి బంతిని ఎదుర్కొన్న సూర్యవంశీ ఏమాత్రం సంకోచించలేదు. అతను ఆరంభంలోనే ఒక స్లాట్ డెలివరీని అంచనా వేసి, దానిని లాంగ్-ఆన్ మీదుగా సిక్సర్‌గా మరల్చాడు. క్షణాల్లోనే ఆ క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీమ్‌ఇండియా పేసర్ బుమ్రా ఏమాత్రం కనికరం లేకుండా ఆడిన తొలి ఇన్నింగ్స్ ఇదే అని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. వైభవ్ సూర్యవంశీ ప్రదర్శన రాజస్థాన్ రాయల్స్ జట్టు గెలుపులో కీలకంగా మారింది. రాజస్థాన్ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ రన్‌రేట్‌ను భారీగా పెంచడంతో ఇద్దరూ కృషి చేశారు. అయితే బుమ్రా బౌలింగ్‌లో ఏకంగా రెండు సిక్సర్లు బాది సూర్యవంశీ ఆటతో అందర్ని ఆకట్టుకున్నాడు. ఆ విధంగా బుమ్రా బౌలింగ్‌లో ఒకే ఓవర్‌లో ఏకంగా 12 పరుగుల రాబట్టాడు. అయితే వైభవ్ సూర్యవంశీ కేవలం 14 బంతుల్లో 39 పరుగులు రాబట్టాడు. అందులో 5 సిక్సర్లు, 1 ఫోర్ ఉంది. అయితే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో లాంగ్‌ఆన్‌లో తిలక్ వర్మకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయితే యశస్వి జైస్వాల్.. ఆడిన 32 బంతుల్లో 77 పరుగులు చేసి రాజస్థాన్ రాయల్స్ గెలుపులో కీలక మలుపుగా మారాడు. వీరిద్దరి భాగస్వామ్యం కేవలం 5 ఓవర్లలో 80 పరుగులు రాబట్టారు.

# ముంబయిపై రాజస్థాన్ ఘన విజయం



ఐపీఎల్ 2026లో భాగంగా జరిగిన కీలక మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ అద్భుత ప్రదర్శనతో ముంబయి ఇండియన్స్‌పై 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించినప్పటికీ, ఆటలో ఎక్కడా ఉత్కంఠ తగ్గలేదు. ముఖ్యంగా యువ ఓపెనర్లు యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీ చేసిన విధ్వంసకర బ్యాటింగ్ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. టాస్ గెలిచిన ముంబయి ఫీల్డింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ మొదటి బంతి నుంచే దాడి మొదలుపెట్టింది. యశస్వి జైస్వాల్ అసలు ఆగేలా కనిపించలేదు. తొలి ఓవర్లోనే అతను బౌలర్లపై విరుచుకుపడుతూ బౌండరీలు, సిక్సర్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. దీపక్ చాహర్ వేసిన మొదటి ఓవర్లోనే 22 పరుగులు రావడం మ్యాచ్ మూడ్‌ను మార్చేసింది. ఇంకొవైపు వైభవ్ సూర్యవంశీ కూడా అదే దూకుడును కొనసాగించాడు. ముఖ్యంగా జస్‌ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లో అతను కొట్టిన భారీ సిక్సర్లు ప్రేక్షకులను ఆశ్చర్యపరిచాయి. మూడో ఓవర్లో ట్రెంట్ బౌల్ట్‌కూ శిక్ష తప్పలేదు. ఇలా కేవలం మూడు ఓవర్లలోనే రాజస్థాన్ 58 పరుగులు సాధించడం విశేషం. ఈ జోడి తొలి వికెట్‌కు ఐదు ఓవర్లలోనే 80 పరుగులు జోడించడం మ్యాచ్‌లో కీలక మలుపు. అయితే ఆరవ ఓవర్లో సూర్యవంశీ ఔటవడంతో రాజస్థాన్ వేగం కొంత తగ్గింది. అయినప్పటికీ జైస్వాల్ మాత్రం తన దూకుడును తగ్గించలేదు. మరో ఎండ్‌లో పరాగ్ కొద్దిసేపు వేగంగా ఆడగా, జురెల్ త్వరగా ఔటయ్యాడు. చివర్లో హెట్‌మయర్ పెద్దగా ప్రభావం చూపలేకపోయినా జైస్వాల్ అద్భుత ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ 11 ఓవర్లలో 150 పరుగుల భారీ స్కోరు సాధించింది. లక్ష్యఛేదనకు దిగిన ముంబయి ఇండియన్స్‌కు ఆరంభం నుంచే షాక్‌లు తగిలాయి. తొలి ఓవర్లోనే రికెల్టన్ ఔటవడంతో ఒత్తిడి పెరిగింది. వెంటనే రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్ కూడా తక్కువ స్కోర్లకే పెవిలియన్ చేరడంతో ముంబయి కష్టాల్లో పడింది. తర్వాతి దశలో కూడా పరిస్థితి మారలేదు. తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి కీలక బ్యాటర్లు కూడా పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. ముఖ్యంగా రవి బిష్ణోయ్ ఒకే ఓవర్లో హార్దిక్, తిలక్ వికెట్లు తీయడంతో మ్యాచ్ పూర్తిగా రాజస్థాన్ వైపు మొగ్గింది. మధ్యలో రూథర్‌ఫర్డ్, నమన్ ధీర్ కొంత పోరాటం చూపించినప్పటికీ, అది ఓటమి అంతరాన్ని తగ్గించడానికే పరిమితమైంది. చివరకు ముంబయి 11 ఓవర్లలో 123 పరుగులకే పరిమితమైంది. రాజస్థాన్ బౌలర్లలో నంద్రీ బర్గర్, రవి బిష్ణోయ్, సందీప్ శర్మ రెండేసి వికెట్లు తీసి జట్టుకు విజయాన్ని అందించారు. జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే ఒక్కో వికెట్ సాధించారు. సమిష్టి బౌలింగ్‌తో ముంబయి బ్యాటింగ్‌ను కట్టడి చేయడంలో వారు విజయవంతమయ్యారు. మొత్తానికి ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ అన్ని విభాగాల్లో ఆధిపత్యం చాటింది. ముఖ్యంగా యువ ఆటగాళ్ల ప్రదర్శన జట్టుకు బలంగా మారింది. మరోవైపు ముంబయి ఇండియన్స్ టాప్ ఆర్డర్ విఫలం కావడం ఓటమికి ప్రధాన కారణమైంది.



# ఐపీఎల్‌ను వెంటాడుతున్న అకాల వర్షాలు..

ఐపీఎల్ 2026 సీజన్‌ను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. గత రెండు రోజులుగా వరుణుడు మ్యాచ్‌లకు ఆటంకం కలిగిస్తున్నాడు. సోమవారం కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా టాస్ పడకుండానే రద్దైంది. ఇక మంగళవారం గౌహతి వేదికగా రాజస్థాన్ రాయల్స్, ముంబై ఇండియన్స్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించాడు. దీంతో మ్యాచ్‌ను 11 ఓవర్లకు కుదించారు. ఈ క్రమంలో ఇప్పుడు అందరి దృష్టి నేడు ఢిల్లీ వేదికగా జరగనున్న ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ మ్యాచ్ పైనే పడింది. ఈ మ్యాచ్‌కు వాన దేవుడు ఆటంకం కలిగిస్తాడా..? ఢిల్లీలో ఈ రోజు వాతావరణం ఎలా ఉంటుంది అన్న దానిపైనే ఉంది. అక్యూవెదర్ ప్రకారం ఢిల్లీలో ఉదయం పూట వాతావరణం చాలా స్పష్టంగా ఉంటుంది. అయితే.. మధ్యాహ్నం మేఘావృతమై ఉంటుందని తెలిపింది. మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడే అవకాశం 51 శాతం ఉందని అంచనా వేసింది. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో మధ్యాహ్నం 1 నుంచి 3 గంటల మధ్య వర్షం పడే అవకాశం ఉంది. అయితే.. మ్యాచ్ జరిగే సమయం రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకు ఎలాంటి వర్షం పడదని తెలిపింది. ఆకాశం నిర్మలంగా ఉంటుందని తెలిపింది. అయితే.. మధ్యాహ్నం పడిన వర్షం తరువాత మైదానాన్ని ఎంత త్వరగా సిద్ధం చేస్తారనే దానిపైనే పూర్తి మ్యాచ్ జరగనుందా..? ఓవర్లను కుదిస్తారా..? అన్నది ఆధారపడి ఉంది.

# వైభవ్ బ్యాటింగ్‌కు పిచ్చోడినయ్యా..

### - సూర్యవంశీపై పాండ్యా ప్రశంసల జల్లు



రాజస్థాన్ రాయల్స్ సిక్సర పిడుగు వైభవ్ సూర్యవంశీపై ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా ప్రశంసల జల్లు కురిపించాడు. 15 ఏళ్ల వయసులోనే అతను ఆడుతున్న ఫియర్‌లెస్ గేమ్ చూసి పిచ్చోడినయ్యానని తెలిపాడు. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గౌహతి వేదికగా మంగళవారం జరిగిన మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ 27 పరుగుల తేడాతో ముంబై ఇండియన్స్‌ను చిత్తు చేసింది. ఈ మ్యాచ్ అనంతరం మాట్లాడిన హార్దిక్ పాండ్యా.. తమ ఓటమికి చెత్త బౌలింగే కారణమని అంగీకరించాడు. పవర్ ప్లేలో ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయాలేకపోయామని తెలిపాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ ఆశ్చర్యానికి గురి చేసిందని చెప్పిన హార్దిక్.. భవిష్యత్తులో అతను ఇంతకంటే మెరుగ్గా రాణించాలని ఆకాంక్షించాడు. 'మా బౌలింగ్ వైఫల్యమే ఓటమికి కారణం. బ్యాటింగ్ ఏ మాత్రం కాదు. ప్రణాళికలకు తగ్గట్లు బౌలింగ్ చేయలేకపోయాం. రాజస్థాన్ రాయల్స్ అద్భుతంగా బ్యాటింగ్ చేసింది. ఈ ఓటమికి మా బౌలర్లు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది. బౌలింగ్ యూనిట్‌గా మేం ఆశించిన స్థాయిలో రాణించలేదు. కానీ రాజస్థాన్ మాత్రం అద్భుతమైన క్రికెట్ ఆడింది. ఈ ఓటమికి బ్యాటింగ్ ఏ మాత్రం కారణం కాదు. ఈ ఓటమికి ఖచ్చితంగా మా బౌలింగ్ విభాగమే బాధ్యత వహించాలి. టీ20 క్రికెట్‌లో రెండు బంతులతో ఫలితం మారిపోతుంది. 27 పరుగుల తేడాతో ఓడిపోయామంటే.. ఐదు బంతులు మంచిగా వేయాల్సింది. అలా వేసి ఉంటే ఐదు సిక్సర్లు వచ్చేవి కావు. మేం సరైన బంతులు వేసి ఉంటే కచ్చితంగా ఈ మ్యాచ్ గెలిచేవాళ్లం. కానీ రాజస్థాన్ ఓపెనర్లు విధ్వంసకర బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను లాగేసుకున్నారు. ఆ తర్వాత మేం ఎంత ప్రయత్నించినా విజయం దక్కలేదు. 15 ఏళ్ల వయసులోనే వైభవ్ సూర్యవంశీ నిర్భయంగా ఆడటం చూసి షాకయ్యాను. ఈ మ్యాచ్‌కు సిద్ధమయ్యేటప్పుడు అతని గురించి మేం మాట్లాడుకున్నాం. అతను బ్యాటింగ్ చేసినా విధానం.. ఫియర్‌లెస్ గేమ్, షాట్ సెలెక్షన్ అద్భుతం.. అమోఘం. భవిష్యత్తులో అతను ఇంకా మెరుగ్గా రాణించాలని కోరుకుంటున్నాను. ఈ మ్యాచ్‌లో చేసిన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకొని తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం. రేపు ఉదయం సూర్యుడు ఉదయించినట్లే మేం కూడా పుంజుకుంటాం. మా తప్పులను సరిదిద్దుకొని ఆర్‌సీబీతో తదుపరి మ్యాచ్‌కు సిద్ధమవుతాం.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత ఓవర్లలో 3 వికెట్లకు 150 పరుగుల భారీ స్కోర్ చేసింది. యశస్వి జైస్వాల్(32 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 77 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించగా.. వైభవ్ సూర్యవంశీ(14 బంతుల్లో ఫోర్, 5 సిక్స్‌లతో 39) దూకుడుగా ఆడాడు. ముంబై ఇండియన్స్ బౌలర్లలో అల్లా మొహమ్మద్ గజన్‌ఫర్(2/21) రెండు వికెట్లు తీయగా.. శార్దూల్ ఠాకూర్ ఒక వికెట్ పడగొట్టాడు. బుమ్రా, బౌల్ట్, హార్దిక్, దీపక్ చాహర్ తీవ్రంగా నిరాశపర్చారు. బుమ్రా బౌలింగ్‌లో తొలి మూడు బంతుల్లోనే వైభవ్ రెండు సిక్స్‌లు బాదడం విశేషం. అనంతరం ముంబై ఇండియన్స్ 11 ఓవర్లలో 7 వికెట్లకు 120 పరుగులే చేసి ఓటమిపాలైంది. షెర్ఫన్ రూథర్‌ఫోర్డ్(8 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 25), నమన్ ధీర్(12 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 25 నాటౌట్) మినహా అంతా విఫలమయ్యారు.

# సత్తా చాటుతున్న సందీప్ శర్మ



ఐపీఎల్ 2026లో ఉత్కంఠ మ్యాచ్ లు జరుగుతున్నాయి. కొంతమంది బ్యాటర్లు, మరికొంతమంది బౌలర్లు తమ సత్తా చాటుతూ అటు పరుగులు, ఇటు వికెట్లు కొల్లకొడుతున్నారు. ఈ క్రమంలో ఓ ప్లేయర్ మాత్రం తనమైన శైలిలో స్టార్ ప్లేయర్లకు వరుసగా షాక్ లు ఇస్తూ దూసుకెళ్తున్నాడు. ఈ 32 ఏళ్ల ప్లేయర్ వచ్చిన అవకాశాలను సక్రమంగా వినియోగించుకుంటూ కీలక మ్యాచ్ ల్లో వికెట్లు తీస్తూ సత్తా చాటుతున్నాడు. అయితే, ఈ ప్లేయర్ కు భారత జట్టు తరపున ఆడే అవకాశాలు చాలా తక్కువగా వచ్చాయి. కానీ, ఐపీఎల్ లో మాత్రం తన దూకుడు చూపిస్తూ స్టార్ ప్లేయర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. ఈ ప్లేయర్ ఎవరో అని ఆలోచిస్తున్నారా.. ఆయన పేరు సందీప్ శర్మ.సందీప్ వర్మ ఇప్పటి వరకు ఐపీఎల్ లో మూడు జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. మొత్తంగా 140 మ్యాచ్ లు ఆడి 149 వికెట్లు పడగొట్టాడు. కాగా, ఈ వికెట్లలో చాలా వరకు స్టార్ ప్లేయర్లవే ఉండడం గమనార్హం. వాళ్ల వికెట్లు తీయడం సందీప్ శర్మకు వెన్నతో పెట్టిన విద్యలా మారింది.సందీప్ శర్మ తీసిన పెద్ద పేర్లలో విరాట్ కోహ్లీ ముందున్నాడు. ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన విరాట్ కోహ్లీ పాలిట విలన్ లా మారాడు. ఆ తర్వాత లిస్ట్ లో రోహిత్ శర్మ, క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లుఉన్నారు. ఆ తర్వాత లిస్ట్ లో శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ వంటి ఆటగాళ్లు ఉన్నారు.విరాట్ కోహ్లీని 7 సార్లు పెవిలియన్ చేర్చిన సందీప్ శర్మ. ఆ తర్వాత రోహిత్ శర్మను 6సార్లు ఔట్ చేశాడు. ఇక క్రిస్ గేల్, సూర్యకుమార్ యాదవ్ లను నాలుగుసార్లు ఔట్ చేశాడు. శ్రేయాస్ అయ్యర్, ఇషాన్ కిషన్ లను తలో మూడు సార్లు ఔట్ చేశాడు. అయితే, ఇక్కడ మరో ఆసక్తికర విషయం ఏంటంటే, సందీప్ శర్మ అత్యధికసార్లు ఔట్ చేసిన ఆటగాళ్లంతా టాప్ ఆర్డర్ లోనే ఉండడం గమనార్హం.

# ధోనీ రాకపై కోట్లాది మంది ఫ్యాన్స్ ఎదురుచూపు



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 సీజన్లో వరుస పరాజయాలతో సతమతమవుతున్న సీఎస్కే అభిమానులకు ధోనీ రాకపై నిరాశే ఎదురవుతోంది. ప్రస్తుత సీజన్లో జట్టు పేలవ ప్రదర్శన కనబరుస్తుండటంకో అందరి దృష్టంతా ఎంఎస్ ధోనీ ఫిట్‌నెస్‌పైనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ ధోనీ లభ్యత గురించి కీలక అప్‌డేట్ ఇచ్చారు. గత 3 మ్యాచ్‌ల్లో వరుసగా ఓడిపోయిన సీఎస్కేకు ధోనీ లేకపోవడం పెద్ద లోటుగా కనిపిస్తోంది. 44 ఏళ్ల ఈ దిగ్గజ ఆటగాడు ఎప్పుడు మైదానంలోకి వస్తాడా అని కోట్లాది మంది ఫ్యాన్స్ ఆశగా ఎదురుచూస్తున్నారు.సీఎస్కే సీఈవో కాశీ విశ్వనాథన్ వెల్లడించిన వివరాల ప్రకారం.. ధోనీ ఇంకా తన గాయం నుంచి పూర్తిగా కోలుకోలేదు. "ఎంఎస్ ధోనీ కోలుకునే ప్రక్రియ ఇంకా కొనసాగుతోంది.. అయితే ధోనీ మైదానంలోకి వచ్చే ఖచ్చితమైన సమయాన్ని ఇప్పుడే చెప్పలేమని.. దీనికి మరికొన్ని రోజులు పట్టవచ్చని సీఎస్కే సీఈవో చెప్పుకొచ్చారు. ప్రీ-సీజన్ క్యాంపులో ధోనీ మోకాలికి గాయమైందని.. అందుకే ఆయన ఇప్పటివరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదని సమాచారం. సీఎస్కీ సీఈవో ప్రకటన ధోనీ రావడానికి మరింత ఆలస్యం కావచ్చని తెలుస్తోంది. ఇది సీఎస్కే అభిమానులను ఆందోళనకు గురిచేస్తోంది.ఎంఎస్ ధోనీ అందుబాటులో లేకపోయినప్పటికీ.. మరో కీలక ఆటగాడు డెవాల్డ్ బ్రెవిస్ రీఎంట్రీపై జట్టు ఆశాభావంతో ఉంది. దక్షిణాఫ్రికాకు చెందిన ఈ యువ బ్యాటర్ గాయం కారణంగా గత కొన్ని మ్యాచ్‌లకు దూరమయ్యాడు.

# పవన్ శిఖరంలా కనిపించారు

## కర్మయోగిని చూశాను: దర్శకుడు బాబీ

సినిమా రంగంలో రారాజుగా వెలిగినా, నేడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నా.. పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ప్రముఖ దర్శకుడు బాబీ కితాబునిచ్చారు.
ఎక్స్ వేదికగా బాబీ స్పందిస్తూ... "ఆయన్ని కలవడానికి వెళుతున్నప్పుడు నాలో చిన్న ఉద్వేగం... గతంలో ఆయనతో పనిచేసిన టైములో అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తి. కానీ ఇప్పుడు... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్. నేను వెళ్ళేసరికి చిరునవ్వులు చిందిస్తున్న ఒక ఋషిలా కనిపించారు... రాజకీయాల్లో తమ ఆస్తుల్ని పెంచుకున్న వ్యక్తుల గురించి విన్నాం, చూశాం... కానీ అన్ని సౌకర్యాలని వదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం బతుకుతున్న ఆయన నాకు ఒక శిఖరంలా కనిపించారు.
అక్కడ ఉన్నంత సేపు ఆయన నాపై చూపించిన ప్రేమకు ఫిదా అయిపోయాను. చివరగా ఒక్క మాట చెబుతున్నాను... జ్ఞానం కోసం రాజభోగాలు వదిలేసి అడవులు పట్టిన బుద్ధుడిని మనం చరిత్రలో చదువుకున్నాం. జనం కోసం తన సుఖాలన్నీ వదులుకొని నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని ఇవాళ చూశాను" అని ప్రశంసించారు.



# నా జీవితంలో ఒక బ్రేకప్ ఉంది

## : కృతి శెట్టి



'ఉప్పెన' బ్యూటీ కృతి శెట్టి, 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (వా.×.ఖ) సినిమా విడుదలకు సిద్ధమైంది. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో ఈ ఇద్దరు సెలబ్రిటీలు తమ బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి.
కృతి శెట్టి మాట్లాడుతూ... తనకు గతంలో ఒకసారి బ్రేకప్ జరిగిందని వెల్లడించింది. ఈ విషయం తన తల్లికి కూడా తెలుసని, ప్రస్తుతం మాత్రం తాను సింగిల్‌గా ఉన్నానని స్పష్టం చేసింది. అలాగే సోషల్ మీడియాలో తనపై నెగిటివిటీ ప్రచారం చేసే వారిని ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే బ్లాక్ చేస్తానని ఆమె క్లారిటీ ఇచ్చింది.
ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ... తన లైఫ్ లో ఒకటి కాదు, చాలా బ్రేకప్స్ జరిగాయని నవ్వుతూ చెప్పాడు. అవతలి వాళ్లే తనను బ్లాక్ చేశారని నిజాయతీగా ఒప్పుకున్నాడు. కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు తాను చాట్ జీపీటీ కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడినని, అంతలా కష్టపడినా చివరకు సింగిల్‌గానే మిగిలిపోయానని సరదాగా వ్యాఖ్యానించాడు.

# 'రాకా'గా అల్లు అర్జున్..

## ఫస్ట్ లుక్‌తో ఫ్యాన్స్‌కు బర్త్ డే ట్రీట్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. ఆయన, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రానికి 'రాకా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇప్పటివరకు ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ, చిత్ర యూనిట్ అధికారికంగా ఈ ప్రకటన చేసింది. ఈ పోస్టర్‌లో అల్లు అర్జున్ గతంలో ఎన్నడూ కనపడని అనూహ్యమైన రూపంలో దర్శనమిచ్చారు. గుండుతో, ఒంటిపై ప్రత్యేకమైన గుర్తులు, చెవిపోగులతో భిన్నంగా కనిపిస్తున్నారు. ఓ క్రూర మృగం లాంటి చేయి ఆయన ముఖాన్ని కప్పి ఉంచడం సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఇది ఒక వింత జంతువు లేదా హైబ్రిడ్ జీవిని పోలి ఉండటంతో కథపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ చిత్రంగా దీన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి సాంకేతిక నిపుణులు విజువల్ ఎఫెక్ట్స్ కోసం పనిచేయనున్నారని సమాచారం. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణే కథానాయికగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, రమ్యకృష్ణ వంటి భారీ తారాగణం కూడా భాగం కానున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక 'రాకా' అనే పదానికి రాక్షస శక్తి లేదా క్రూరత్వం అనే అర్థాలు ఉండటంతో, బన్నీ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారా? లేక ఇది ఏదైనా సోషియో-ఫాంటసీ కథాంశమా? అని అభిమానులు, నెటిజన్లు అంచనాలు వేస్తున్నారు. దర్శకుడు అట్లీ చివరి నిమిషం వరకు టైటిల్‌ను గోప్యంగా ఉంచి, నేరుగా పుట్టినరోజున ప్రకటించడంతో ఈ ప్రాజెక్ట్‌పై హైప్ మరింత పెరిగింది.



# నేను అంత తక్కువ వాడినా అనిపించింది

## : హీరో శర్వానంద్ ఆవేదన

టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన అత్యంత కష్టమైన దశ గురించి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. షూటింగ్ సమయంలో జరిగిన ప్రమాదం, ఆ తర్వాత ఎదుర్కొన్న ఒంటరితనం తనను ఎంతగానో కలిచివేసిందని ఆయన వెల్లడించారు.
'జాను' సినిమా షూటింగ్ సమయంలో థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ శిక్షణ తీసుకుంటుండగా శర్వానంద్‌కు ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన భుజం ఎముక విరిగిపోయింది. దీని కోసం అత్యంత క్లిష్టమైన సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీని గురించి శర్వానంద్ మాట్లాడుతూ... సినిమా కోసం ప్రాణాలకు తెగించి సాహసం చేసినా, పరిశ్రమలో గానీ, బయట గానీ ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవడం తనను బాధించిందని శర్వానంద్ అన్నారు. "పెద్ద హీరోలకు చిన్న దెబ్బ తగిలినా సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుంది. కానీ నేను అంత పెద్ద సర్జరీ చేయించుకున్నా ఎవరూ స్పందించలేదు. నేను ఇండస్ట్రీలో అంత తక్కువ వాడినా అనిపించింది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఎదురైన పరిస్థితి తనను మానసికంగా కుంగదీసిందని, తన కష్టానికి తగిన గుర్తింపు లభించలేదనే బాధ ఇప్పటికీ ఉండిపోయిందని పేర్కొన్నారు. శర్వానంద్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన పడిన కష్టాన్ని గుర్తించిన నెటిజన్లు, అభిమానులు శర్వానంద్‌కు మద్దతుగా నిలుస్తున్నారు.

# నాని కెరీర్‌లోనే ఫాస్టెస్ట్ హిట్..

# ఆయా షేర్ హిస్టరీ!

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా సినిమా ది ప్యారడైజ్ మరోసారి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ రిలీజైన కొద్ది రోజుల్లోనే అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ పాట 100 మిలియన్ వ్యూస్‌ను అత్యంత వేగంగా చేరుకోవడం ద్వారా నాని కెరీర్‌లో కొత్త మైలురాయిగా నిలిచింది.
గతంలో నాని సినిమాలకు వచ్చిన సాంగ్స్ కంటే ఈ సాంగ్ అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించడం విశేషం. మాస్ లో పెరిగిన నాని ఇమేజ్ ఈ సాంగ్ లో నాని కనిపించిన రగ్గడ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జడల్ అనే పాత్రలో ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎనర్జిటిక్ డాన్స్ మూమెంట్స్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, నాని మాస్ ఇమేజ్ మరింతగా బలపడిందని స్పష్టంగా తెలుస్తోంది.
ముఖ్యంగా యూత్ లో ఈ సాంగ్ భారీగా వైరల్ అవుతూ రీల్స్ రూపంలో ట్రెండ్ అవుతోంది.
సక్సెస్ ఫార్ములాగా నాని- అనిరుధ్ కాంబో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ మరోసారి ఈ సాంగ్ తో తన మ్యాజిక్‌ను చూపించారు. గతంలో అతను అందించిన హిట్ సాంగ్స్ సరసన ఆయా షేర్ కూడా నిలిచిపోయేలా ఉంది. ఈ సాంగ్ బీట్, ఎనర్జీ, మరియు మాస్ ఫీలింగ్ ప్రేక్షకులను థియేటర్లలో ఉర్రూతలూగించేలా ఉండబోతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. నాని- అనిరుధ్ కాంబినేషన్ లో ఇప్పటికే పలు హిట్ సాంగ్స్ రాగా, ఇప్పుడు మరోసారి ఈ కాంబినేషన్ సక్సెస్ ఫార్ములాగా మారిందని ఆయా షేర్ సాంగ్ ప్రూవ్ చేసింది




# వాటికి దూరంగా ఉండండి

## : యువతకు రజనీకాంత్ కీలక సూచన



సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు. ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు.
సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com